అమృతాంజన్
ఒక్కసారి రాయండి ఒక్కసారి చూడండి
ఆనందం కలుగుతుంది
ఎక్కువ కాలం నిలుస్తుంది
కదిరాబాద్ ఎస్. ఎస్. సేఠ్ & కంపెనీ
ప్రైవేట్ లిమిటెడ్,
18/1 & 19, లోయర్ పెరంబూర్ రోడ్,
మద్రాసు - 1.

ఆంధ్రపత్రిక

Regd. No. M 1118 FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 81 : సంచిక 1

బుధవారం 1-4-1964 ★★ THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు : 8 నయాపైసలు

320889

త్వరలో షేక్ అబ్దుల్లా విడుదల: కాశ్మీర్ ప్రధాని శ్రీ సాదిక్ ప్రకటన

కుట్రకేసుకు చెందిన ఇతర ముద్దాయిల విడుదల విషయంలో మౌనం

జమ్మూ, మార్చి 31 :

కారాగారంనుంచి త్వరలో షేక్ అబ్దుల్లాను విడుదల చేయనున్నట్లు కాశ్మీర్ ప్రధాని శ్రీ జి. ఎం. సాదిక్ నేడు ప్రకటించారు.

ఈ విడుదల వ్యవహారం విషయంలో అప్పుడే నిర్ణయంకూడా జరిగిందని ఆయన చెప్పారు.

శ్రీ సాదిక్ నేడు పత్రికా విలేఖరులతో గోష్ఠి జరుపుతూ ఈ సంగతి చెప్పారు. అయితే విలేదీన షేక్ అబ్దుల్లా విడుదల జరుగుతుందో మాత్రం ఆయన ఈ సందర్భంలో పేర్కొనలేదు.

అంతేగాక కాశ్మీర్ కుట్రకేసులో ఇతర ముద్దాయిలను విడుదల చేసేదీ, లేదీకూడా శ్రీ సాదిక్ చెప్పలేదు. ఈ ముద్దాయిలలో మీర్జా అఫ్జల్‌బేగ్‌కూడా వున్నారు. వారిమీద కేసును ఉపసంహరించేది లేదీకూడా వివరించలేదు.

"అది అంతా న్యాయశాస్త్ర వ్యవహారాలకు సంబంధించిన విషయాలతోకూడి వుంది" అన్నారు.

కాశ్మీర్‌లో పరిస్థితి పూర్తిగా మామూలుగా వున్నదనికూడా శ్రీ సాదిక్ వివరించారు.

రాజ్యసభకు నియమిత సభ్యులు

రాష్ట్రపతిచే నల్గురి నియామకం

న్యూఢిల్లీ, మార్చి 31: రాజ్యసభకు ఈ క్రిందివారిని రాష్ట్రపతి సభ్యులుగా నియమించారు

వారు: శ్రీయుతులు—జయరాందాస్ దౌలత్‌రావ్, జి. రామచంద్రన్; మిస్ శకుంతలావరంబపే, ప్రొఫెసర్ బి. ఎస్ ప్రసాద్.

అవిశ్వాస తీర్మానంపై పంజాబు శాసనసభ చర్చ

—పరస్పరారోపణలు

చండీగఢ్ మార్చి 30 : పంజాబ్ శాసనసభలో నేడు కాంగ్రెసు, ప్రతిపక్ష సభ్యులు ఒకరిపైనొకరు "అవినీతియ వ్యభిచారం" "సంఖ్యను పెంచుకున్నందుకు సభ్యులను కొనడీనుకోవడం" ఆరోపణలు ప్రస్థాళులో గావించుకున్నారు. ప్రతిపక్షం ప్రతిపక్షం ప్రతి ... న విశ్వాసరాహిత్య తీర్మానంపై నేడు రెండవరోజు చర్చ సాగింది.

ప్రతిపక్ష సభ్యులు 18 మందిని, ఘంటి పడిపోకుండా కొనసాగేందుకుగాను కొను తేయడం జరిగిందని అధికారపక్షం ఆరోపించింది "ప్రజాతంత్రపార్టీ స్థానానికి గాను ఇరవైలో మీరు మాలో 17 గురిని లొంగదీసుకోలేదా ?" అని కాంగ్రెసు సభ్యులు ఎదురు ఆరోపణ గావించారు,

మంత్రివర్గాన్ని మరగొట్టే బలంలేకపోగా తెలిసికూడా ప్రతిపక్షం అవసరంగా తీర్మానంతెచ్చి సమయం వృధాచేస్తోందని రెవెన్యూమంత్రి శ్రీ లజ్జీరామ్ అన్నారు మాజీ సభాపతి శ్రీ గుర్నామ్‌సింగ్ ఢిల్లాన్ (ప్రజాతంత్ర) కాంగ్రెసు ప్రభుత్వాన్ని పడగొట్టే ప్రయత్నం అధికారంలోకి వచ్చేరోజు ఎంతో దూరంలో లేదన్నారు అన్ని రాష్ట్రాలలోకంటె పంజాబ్‌పాలన అద్భుతంగావుందని హోంమంత్రి శ్రీ మోహన్‌లాల్ చెప్పారు

అంతకుముందు నలుగురు ఆకాలీపక్షీయులు సభాపతి వైఖరికి నిరసనగా నిష్క్రమించారు

రాష్ట్రంలో పొగాకు సమస్యల పరిశీలనకు ప్రత్యేక బృందం

—ముఖ్యమంత్రి ప్రకటన

(ఆంధ్రపత్రిక విలేఖరి) హైదరాబాద్, మార్చి 31 :

దీర్ఘకాలంనాడ పొగాకు ఉత్పత్తికి సంబంధించిన సమస్యలను పరిశీలించడానికి, పొగాకు ధరల స్థిరీకరణకు ఎటువంటి చర్యలు తీసుకోవాలో సిఫార్సు చేయడానికి రాష్ట్రప్రభుత్వం ఒక కార్యబృందాన్ని ఏర్పాటు చేసినట్లు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నేడు ఇచ్చట తెలియజేశారు.

ఈ బృందంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతినిధులు, అంతర్జాతీయ వ్యాపార మంత్రిత్వశాఖ ప్రతినిధులు, ప్రణాళికా సంఘం ప్రతినిధులు, ఆర్థిక మంత్రిత్వశాఖ ప్రతినిధులు, ఆహార వ్యవసాయశాఖ ప్రతినిధులు, భారత కేంద్ర పొగాకు సంఘం కార్యదర్శి, పొగాకు ఎగుమతుల ప్రోత్సాహమండలి అధ్యక్షుడు సభ్యులుగా వుంటారు.

శాస్త్రీయ తరపున రాష్ట్ర ఆహార వ్యవసాయ శాఖ కార్యదర్శి ఈ సంఘంలో పనిచేస్తారు.

ఆంధ్రకు కొత్త గవర్నర్

హైదరాబాద్, మార్చి 31 : ఆంధ్రప్రదేశ్ నూతనగవర్నరు శ్రీ వట్టంతాను పిళ్లై మే 1 వ తేదీన పదవీస్వీకారము చేయవచ్చని తెలియవస్తోంది.

పరిశ్రమల భద్రతకు ప్రత్యేక దళం ఏర్పాటుచేసే సమస్య

ముఖ్యమంత్రుల సమావేశం పరిశీలన: మతకలహాల నిరోధానికి నందాసూచనలు

న్యూఢిల్లీ, మార్చి 31. మతకలహాలవల్ల పరిశ్రమలకు నష్టం వాటిల్లకుండా కాపాడేందుకు కేంద్రప్రభుత్వం ఆధ్వర్యాన పరిశ్రమల భద్రతాదళం ఒకటి ఏర్పాటుచేసే సమస్యను నిన్న ఇక్కడ సమావేశమైన పశ్చిమ బెంగాల్, బీహార్, ఒరిస్సా, మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రులు పరిశీలించారు.

ఈసందర్భంలో ఒక పథకాన్ని తయారు చేసి వీలైనంతత్వరలో రాష్ట్రప్రభుత్వాలకు పంపాలికూడా వీరు నిర్ణయించారు.

రాంచీ, జంషెడ్పూర్, రూర్కెలాలలో పర్యటించి వచ్చినమీదట దేశీయాంగమంత్రి శ్రీ జి ఎల్ నందా నేడు ఈ సమావేశాన్ని ఏర్పాటుచేశారు

ఇటీవల తూర్పుప్రాంతంలోని కొన్నిచోట్ల సంభవించిన మతకల్లోలాల తాలూకు వివిధ అంశాలను ముఖ్యమంత్రులు పరిశీలించారు కేంద్రప్రభుత్వ ఉక్కు, భారీపరిశ్రమల మంత్రి శ్రీ సి సుబ్రహ్మణ్యం, కార్మిక మంత్రి శ్రీ డి సంజీవయ్యకూడా సమావేశానికి హాజరయ్యారు

శ్రీ నందా మాట్లాడుతూ, ఇలాంటి కల్లోలాలు మిగతా ప్రాంతాలలోకూడా తలెత్తకుండా చూడటం, కల్లోలాలు సంభవించే మానవ కనిపించగానే శాంతిభద్రతలను కట్టుదిట్టంగా అమలుజేయడం, పారిశ్రామిక ప్రాంతాలకు, ఆదివాసుల ప్రాంతాలకు సంబంధించిన ప్రత్యేక సమస్యలను గమనించటం, కాందిశీకులకు వీలైనంత త్వరలో పునరావాసం కల్పించటం. మామూలు పరిస్థితులను పునరుద్ధరించటం ముందుగా పరిశీలించదగ్గ చర్యలని తెల్పారు

ఇటీవల కొన్ని ప్రాంతాలలో మతకల్లోలాలు సంభవించడానికి కారణాలు ఏమిటో ముఖ్యమంత్రులు పరిశీలించారు. తూర్పు పాకిస్తాన్‌నుంచి వచ్చిన కాందిశీకుల దుస్థితినిమూలి జనం ఉద్రిక్తులయ్యారనీ, మతకల్లోలాల నేపథ్యానికి ఎర్పాటు రూపొందించటంలో ప్రజల బాధలను పరిగణించవలసి ఉంటుందని వారు అభిప్రాయపడ్డారు.

ఏవో కొన్ని దేశభాషా పత్రికలు మినహా మొత్తంమీద దేశంలోని పత్రికలన్నీ మతకలహాలకు సంబంధించిన వార్తలు ప్రచురించటంలో నిగ్రహం చూపాయని దేశీయాంగమంత్రి అన్నాడు

సకాలంలో సమాచారం సేకరించటం అవసరమనీ, ఇందుకు సమాచార సేకరణవ్యవస్థను పటిష్టం చేయాలనీ ఆయన సూచించారు. వదంతులు మూలంగా విపరీతమైన పరిణామాలు కలుగతాయన్న విషయం ఇటీవల సంభవించిన కల్లోలాలవల్ల మరొకసారి నిరూపితం అయిందనీ, అందువల్ల వదంతులు వ్యాపింపజేసే వారిని కఠినంగా శిక్షించాలనీ కూడా చెప్పారు.

మత శత్రుత్వానికి వ్యతిరేకంగా ప్రచార కార్యక్రమాలు నిర్వహించవలసిన ఆవశ్యకత కలదని ముఖ్యమంత్రులు అంగీకరించారు.

ఇటీవల సంభవించిన కలహాలలో నష్టపోయినవారికి పునరావాసం కల్పించేందుకు పథకాలు తయారు చెయ్యాలనీ, మామూలు పరిస్థితులను పునరుద్ధరించాలనీ శ్రీ నందా నొక్కి చెప్పారు.

కాందిశీకులకు పునరావాసం

తూర్పు పాకిస్తాన్‌నుంచి వచ్చిన కాందిశీకులకు పశ్చిమ బెంగాల్, ఒరిస్సా, మధ్యప్రదేశ్, బీహార్ రాష్ట్రాలలో పునరావాసం కల్పించే సమస్యను నేడిక్కడ ఒక ఉన్నత స్థాయి సమావేశం పరిశీలించినట్లు తెలుస్తోంది.

ఆ రాష్ట్రాల ముఖ్యమంత్రులు, కేంద్ర ప్రభుత్వ పునరావాసశాఖ మంత్రి శ్రీ ఎం. సి. ఛాగ్లా, ఆహారమంత్రి శ్రీ పి. ఎస్ నాయక్ ఈ సాయంత్రం, ప్రత్యేకించి ఏ శాఖలేని కేంద్రమంత్రి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రితో మంతనాలు జరిపారు.

ఎమెన్‌పై దాడి చేసినందుకు బ్రిటన్‌పై నిశిత విమర్శ

బ్రిటన్ చర్యను సమర్థిస్తూ భద్రతామండలికి డీన్ లేఖ

సమితి కార్యాలయం, మార్చి 31 : గత శనివారం నాడు రాయల్ విమానబలం తాలూకు హంటర్ జెట్ ఫైటర్లు ఎమెన్‌లోని ఒక కోటపై దాడి చేసినందుకు నిన్న సమితి వలసల వ్యవహారాల సంఘం బ్రిటన్‌ను నిశితంగా విమర్శించింది,

ఇరాక్ ముఖ్యప్రతినిధి డాక్టర్ అద్నాన్ ఏహచీ మాట్లాడుతూ బ్రిటన్ ప్రతీకార చర్యగా వైమానికదాడి జరిపి ఎంతమంది పౌరులు మరణించారో ఆలోచించకుండా తనంతటతానుగా ఈ చర్య తీసుకోవటం సమర్థనీయంకాదని అన్నారు.

ఎటువంటి పిర్యాదులైనా బ్రిటన్ భద్రతామండలికి విన్నవించి ఉండవలసిందని ఆయన అన్నారు. బ్రిటన్ ఎమెన్‌పై దురాక్రమణచర్యను జరిపిందని ఆయన ఆరోపించారు.

సంఘం 'ఏడెన్ సమస్య'పై చర్చ జరుపుతున్నసమయంలో ఆయన మాట్లాడారు. అంతకు కొద్దిగంటలముందు ఈ దాడిని ఖండించి బ్రిటన్ భద్రతామండలికి వ్రాసిన లేఖ ప్రకటించబడింది.

ఫ్రాట్రిక్ డీన్ లేఖ

ఈ దాడి అవసరమైనందుకు బ్రిటన్ వివరిస్తున్నదని, అయితే ఎమెన్ పదే పదే దాడులుజరుపుతున్నదృష్ట్యా దక్షిణఅరేబియా ఫెడరేషన్‌ను రక్షించవలసిన అనివార్యం బ్రిటన్‌కు ఏర్పడిందని సర్ ఫ్రాట్రిక్ డీన్ తమలేఖలో తెల్పారు.

చక్కెర కోటాలు

పెంపు అసాధ్యం

న్యూఢిల్లీ, 31 : వివిధ రాష్ట్రాలకు కేటాయిస్తున్న నెలసరి పంచదారకోటాలను పెంచడం సాధ్యంకాదని కేంద్ర ఆహారశాఖ ఉపమంత్రి శ్రీ ఏ. ఎం థామస్ నేడు సభలో ప్రకటించారు.

సభ్యులవేసిన ప్రశ్నలకు సమాధానం ఇస్తూ ఇప్పుడు ఉన్న కోటాను లక్షించడానికి మాత్రమే వీలున్నదని ఆయన వివరించారు.

వంద వార్షిక సగటు ఉత్పత్తి అంతా రాష్ట్రాలకు పంపిణీ చేయబడుతుందని, కేటాయించిన పంచదారలో 80-85 శాతం దిగుమతిదారు పరిధిలో అందుబాటులోనున్నదని, తక్కిన పది-పదిహేను శాతమే బ్లాక్‌మార్కెట్‌కు పోతున్నదని ఆయన వివరించారు.

సౌదీఅరేబియాలో సర్వాధికారాలు ఫైజల్ వశం

రాజు, రాజు తమ్ముడు తగాదా పరిష్కారం: దాదాపు అధికార పరివర్తనం

బీరూట్, మార్చి 30 : సౌదీఅరేబియాలో దాదాపు అన్ని అధికారాలు రాజు తమ్ముడు ప్రిన్స్ ఫైజల్ వశం అయినట్లుఆదేశం విదేశాంగ శాఖ ఉపకార్యదర్శి శ్రీ జమాల్ ఆల్ సఖాఫ్ నేడు రాయిటర్ విలేఖరికి తెలియజేశారు.

రాజు సౌద్‌కు, రాజుతమ్ముడు ఫైజల్‌కు అధికారాల విషయంలో ఈ మధ్యలో తగాదా ప్రారంభమైంది. రాజు సౌద్ తన అధికారాలను కొన్నింటిని తమ్ముడు ఫైజల్‌కు అప్పగించి వేరు ఒక ఆదేశం ద్వారా అధికారాలను తనకు అప్పగించకపోతే దేశం మరుగు తుకు అస్తవ్యస్తమవుతుందని కోరారు. కాని చేతిలో పలుకుబడి గల నూరు, ఉనేమా మంత్రిమండలి అధికారులు వ్యతిరేకించారు. ఆ అధికారాలను తిరిగి తీసుకుంటే, రాజవంశపు ఏకీభావంగా వుండదు అని చెప్పారు. ఫైజల్ రాజుమాటను చేతులో సర్వాధికారాలు కేంద్రీకృతం కావాలని కోరారు.

శుక్రవారం రాజు ఆ సర్వాధికారాలను తన తమ్ముడు ఫైజల్ చేతుల్లో పెట్టివేయడంతో ఈ తగాదా పరిష్కారమైనట్లు తెలుస్తున్నది.

"రాజ్యంలో సర్వాధికారాలు ఫైజల్ రాజుకుమారుడు చేతుల్లోకి వచ్చింది" అని శ్రీ జమాల్ ఆల్ సఖాఫ్ అన్నారు.

పెట్రోలియం, ఆంతరంగిక, అంతర్జాతీయ వ్యవహారాలను అన్నింటిని ఇక ఫైజల్ రాజకుమారుడే చూస్తాడు. రాజావారి ... అన్నారు.

"ఫైజల్ రాజు మా అధికారాలను తీసుకోలేదు. కానీ ఒకముఖ్యమైనపని మాత్రమే చేస్తాడు అని మాత్రం అయన చెప్పారు.



ప్రత్యేకతతో తయారు
గోల్డెన్ టొబాకో కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్,
బొంబాయి - 56
భారతదేశమందు ఇట్టి పరిశ్రమల్లో పెద్ద స్వదేశీయ సంస్థ
GT (P) 631 TL Greens' Advtg.



CHARI

I. S. I. మార్కు పొందినవి

క్రీడారంగం

సర్వీసెస్‌కు రాజు ట్రాఫీ

14 వ జాతీయ కుస్తీ ఛాంపియన్‌షిప్‌లో 27 పాయింట్లు లభ్యం: ప. జాబ్‌కు 2 వ స్థానం

న్యూఢిల్లీ, మార్చి 31: ఇక్కడి ఎర్రకోట మైదానాల వద్ద నిన్న పరిసమాప్తమైన 14 వ జాతీయ కుస్తీ ఛాంపియన్ షిప్ పోటీలలో సర్వీసెస్ జట్టు 27 పాయింట్లతో ప్రథమ స్థానాన్ని అక్రమించుకొనటం ద్వారా రమణీయమైన రాజు ట్రాఫీని కైవసం చేసుకున్నారు.

ఏడుగా ఏటి సంవత్సరాలుగా యీ ట్రాఫీని సర్వీసెస్ జట్టే గెలుచుకుంటున్నది. 27 పాయింట్లు సాధించిన సర్వీసెస్ జట్టు హెవీవెయిట్ వెల్టర్ వెయిట్, లైట్ వెయిట్ రీతుల్లో ప్రథమ స్థానాన్ని బాంటమ్ వెయిట్ ఫెదర్‌వెయిట్, మిడిల్ వెయిట్, లైట్ హెవీ వెయిట్ రీతుల్లో ద్వితీయ స్థానాలను సంపాదించుకున్నది.

సర్వీసెస్ తరువాత 17 పాయింట్లతో పంజాబ్ ద్వితీయ స్థానంలోను, 11 పాయింట్లతో మహారాష్ట్ర తృతీయ స్థానంలోను వచ్చాయి. ఏడేసి పాయింట్లు గెల్చుకున్న ఢిల్లీ, రైల్వేజట్లు వాల్గన స్థానాన్ని అక్రమించుకున్నాయి.

1955 నుంచి సర్వీసెస్‌వారే యీ ట్రాఫీని గెల్చుకుంటూ వస్తున్నారు. 1962 లో మాత్రం సర్వీసెస్ పంజాబ్‌జట్లులో ఈ బహుమతిని పంచుకోవటం జరిగింది. 1948, 1950, 1952, 1953 సంవత్సరాలలో పశ్చిమబెంగాల్, 1954 లో పంజాబ్, యీ ట్రాఫీని గెల్చి ఉన్నాయి.

టి. నగర్ క్లబ్‌కు టి. ఐ. సైకిల్స్ గెలుపు

సీనియర్ డివిజన్ సోకర్ లీగ్

మదరాసు, మార్చి 31: నిన్న కార్పొరేషన్ స్టేడియంవద్ద జరిగిన సీనియర్ డివిజన్ ఫుట్‌బాల్‌పోటీలో టి.ఐ. సైకిల్స్‌కు రెండవ విజయం చేకూరింది. సైకిల్స్‌జట్టు 3-1 గోలులతో టి నగర్ క్లబ్‌ను ఓడించింది.

ఏషియన్ ఫుట్‌బాల్

భారత్, పశ్చిమ మండల విజేతగా ప్రకటన

కలకత్తా, మార్చి 31: ఏషియన్ ఫుట్‌బాల్‌కప్ టూర్నమెంటు పోటీలు మొదట్లో ప్రకటించినట్లు మే 19 నుంచి కాకుండా మే 26 నుంచి ఇరాన్‌లో ప్రారంభం అవుతాయి తెలుస్తున్నది. ఏషియన్ ఫుట్‌బాల్‌కప్ పశ్చిమమండల మ్యాచీలలో ఆడవలసి నదిగా అభిజ్ఞవర్గ ఫుట్‌బాల్ అసోసియేషన్ పంపిన అప్పీలును పశ్చిమమండలంలోని వారందరూ ఆమోదించనందున భారత్‌ను పశ్చిమ మండల విజేతలుగా ప్రకటించటం జరిగింది. భారత్ యిప్పుడు టూర్నమెంటు అసలు పోటీలలో ఆడుతుంది.

ఆంధ్ర (ఏజి) విజయం

వెంకటేశ్వర కప్ క్రికెట్

మదరాసు, మార్చి 31: నిన్న పచ్చయప్పకళాశాల మైదానంవద్ద జరిగిన వెంకటేశ్వర కప్ క్రికెట్ టూర్నమెంటు తొలి పదునలపోటీలో ఆంధ్ర ఏ. జి. ఆఫీస్ రిక్రియేషన్‌క్లబ్, హిందూస్థాన్ టెలిప్రింటర్స్ 'బి' జట్టును తొమ్మిది వికెట్లతో ఓడించింది.

అప్పారావుపై ప్రభాకర్ గెలుపు

ఎం. సి. సి. ఓపెన్ టెన్నిస్

మదరాసు, మార్చి 30: నిన్న సాయంత్రం జరిగిన ఎం. సి. సి. ఓపెన్ టెన్నిస్ టోర్నమెంట్ పురుషుల సింగిల్స్ పోటీలో జి. వలని, జె. ప్రభాకర్‌లు సెమీఫైనల్‌కు చేరుకున్నారు. వలని, ప్రే. దేవన్‌ను సరాసరి సెట్లలో ఓడించగా, ప్రభాకర్ ఎం. ఎ. అప్పారావును 8-10, 6-3, 6-2 తో ఓడించారు.

అనంతపురం హిందీ మహావిద్యాలయం అధ్యాపకులు, విద్యార్థులు. కూర్చున్నవారు కుడినుండి మూడు శ్రీ జగన్నాథప్రసాద్ చతుర్వేది (హిందీ స్పెషల్ ఆఫీసరు.)

* వర్గ ప్రకటనలు *

ప్రకటన

తెనాలి (గుంటూరుజిల్లా) లో ఆంధ్రపత్రిక, నవచిత్ర వారపత్రిక, భారతులను వారి స్వంత బాధ్యతపై విక్రయించుకొనుటకు న్యూస్ వెండర్లు కావలెను.

ఊరు — జిల్లా
అదిలాబాద్ — అదిలాబాద్
కోపిగి — కర్నూలు
బద్వేలు — కడప

మేనేజరు,
ఆంధ్రపత్రిక.

కావలెను

ఈ క్రింది ఊళ్లలో ఆంధ్రపత్రిక, నవచిత్ర వారపత్రిక, భారతులను వారి స్వంత బాధ్యతపై విక్రయించుకొనుటకు న్యూస్ వెండర్లు కావలెను.

ఊరు — జిల్లా
అదిలాబాద్ — అదిలాబాద్
కోపిగి — కర్నూలు
బద్వేలు — కడప

మేనేజరు,
ఆంధ్రపత్రిక.

కావలెను

"300 రూపాయలమీద, వారి వారి రాష్ట్రాలలో, టీ అమ్మి ఏర్పాటు చేయుటకు గాను రాష్ట్రపరిపాలకులు కావలెను. వారు తీసుకున్న స్టాకు, అమ్మకాలకు 2500 రూపాయలు ధరావత్తు ఇచ్చలేనివారు దరఖాస్తు చేయనక్కరలేదు. రిటైరయినవారుకూడా అర్హులుగా దరఖాస్తులు పెట్టుకొనవచ్చును. వివరములకు: M/S Victor Marshalls (India) Pvt. Ltd., 83, Mint Road, Fort. Bombay-1."

Hair Releaser: నెంబ్రుకలు రాలకుండా, విరిగిపోకుండుటకు, బట్టతనానికి వాడగోట్టుటకు: ఇంగ్లీషులో వ్రాయండి. Dr. T. S. Chellaperumal, Sankaranainarkovil

Automotive

మితముగా ఉపయోగించిన విలువైన ఒక H. D. T. 4 క్రాప్‌లీ ఆయిల్ ఇంజన్, 9 H. P. పోలిశాంబల్ షెడ్ అమ్మకమునకున్నది. సాప్టీటోరిటీర్లు, అఫ్‌డ్రెక్టర్లు, అంగీకారము ననుసరించి అమ్మకము జరుగును. పరిసిపట్నం రోడ్డు రైల్వేస్టేషను సమీపమునందలి, దార్ల పూడిలో గల, ఏటికొప్పాక షుగర్ ఫాక్టరీలో కనిపించేసికొనవచ్చును. దరఖాస్తు లు సెక్రటరీ, ఏటి కొప్పాక షుగర్ ఫాక్టరీ, ఏటికొప్పాక, పోస్టు, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్ వారికి లేదా 20-4-64 నగానిలంలకు ముందుగాని చేరునట్లు పంపవలెను. సెక్రటరీ.

భారత ప్రభుత్వము

4 పర్సెంట్ 1970 ఋణము - జారీ విలువ రు. 99 ప్రతి రు. 100 (నామినల్) కు.
1970 ఏప్రిల్ 15 వ తేదీ చెల్లించబడును

4¾ పర్సెంట్ 1989 ఋణము - జారీ విలువ రు. 100 ప్రతి రు. 100 (నామినల్) కు.
1989 ఏప్రిల్ 15 వ తేదీ చెల్లించబడును

3½ పర్సెంట్, నేషనల్ ప్లాన్ 1964 ఋణము, మరియు 3 పర్సెంట్ 1964 ఋణములయొక్క పత్రములు పంపిణీచేయబడ్డారు, 1970 ఏప్రిల్ 15 వ తేదీన సమానవిలువకు చెల్లించబడుతుంది, రు. 90/- లకు జారీచేయబడిన రు. 100 (నామినల్) ఎలాట్ 4 పర్సెంట్ 1970 ఋణము; 1989 ఏప్రిల్ 15 వ తేదీన సమానవిలువకు చెల్లింపబడేట్లు రు. 100 లకు జారీచేయబడిన రు. 100 (నామినల్) విలువ 4¾ పర్సెంట్ ఋణముల పత్రములనూ, హామీ పొందుటకు పనికి కలిగియుండును.

2. 3½ పర్సెంటు నేషనల్ ప్లాన్ 1964 ఋణముయొక్క సెక్యూరిటీలన్నిటి 3 పర్సెంటు 1964 ఋణముయొక్క సెక్యూరిటీలనూ సూచి లేదా మార్చుకొనుటకు అంగీకరింపబడుచూ, వానిపైన వడ్డీ 3½ పర్సెంటు వంతున ఏప్రిల్, 1964 ఏప్రిల్ 18 వ తేదీలో చేరేటు 3 పర్సెంటు వంతున మార్చి 1964 ఏప్రిల్ 14 వ తేదీతో చేరేటు స్పెషల్ సెక్యూరిటీలకు పదుకత్రములను చెల్లించబడును.

3. హామీదారు లందరూ జారీ చేయబడు స్పెషల్ సెక్యూరిటీలు 1964 ఏప్రిల్ 15 వ తేదీనుండి పన్ను వసూలు చేయ వలసి కనుకూలు లక్ష్యపరచు 15 వ తేదీనను, ఏప్రిల్ 15 వ తేదీనను చెల్లించబడును. ఈ మొత్తమును 1961 ఇన్‌కంటాక్సు చట్టము ప్రకారము, పన్ను విధింపుకు లోబడి ఉండును.

4. హామీదారుల దరఖాస్తులు 1964 ఏప్రిల్ 15 వ తేదీనుండి 1964 ఏప్రిల్ 22 వ తేదీవరకు (రెండు దినములు కలిసి) యీ క్రింది అడ్రసులలో ఇందుకొనబడును.

(ఎ) బెంగుళూరు, బొంబాయి (ఫోర్ట్ & ఫ్రీ మార్కెట్), కలకత్తా, మద్రాస్, నాగపూరు, న్యూఢిల్లీలలోని రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా ఆఫీసులు;

(బి) ప్రభుత్వ ఖాతా పనులు చేసే స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క ఆయా బ్రాంచీలు; మరియు

(సి) ఇండియాలోని ఇతర ప్రాంతములలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచీలు.

కృష్ణాజిల్లాలో ఉత్తమ సమితిగా గన్నవరం

రు 10 వేలు బహుమతి

విజయవాడ, మార్చి 30: ఈ ఏడాది కృష్ణా జిల్లాలో ఉత్తమ సమితిగా ఎన్నుకోబడిన పందర్భంలో గన్నవరం పంచాయతీసమితి నేటిసాయంత్రం విజయవాడకు 12 మైళ్ళ దూరంలో ఉన్న గన్నవరంలో సమితి భవనంలో సమావేశమైంది.

ఆ సందర్భంలో మాట్లాడుతూ సమితి అధ్యక్షుడు డాక్టర్ పి. ఎస్. రావు రాయుడు 1959లో ఈ సమితి ఏర్పాటైన నాటినుండి ఇంతవరకు నిర్వహించిన వివిధ అభివృద్ధి కార్యకలాపాలను సమీక్షించారు. 1963 సెప్టెంబరు నెలాఖరువరకు సమితి అనేక ముఖ్య వ్యవసాయోత్పత్తిసరుకులకు రు 1,80,000 లను ఖర్చుపెట్టిందని అయన తెల్పారు.

ఈ ఏడాది జిల్లాలోని 'ఉత్తమ సమితి'గా గన్నవరం పంచాయతీసమితికి ప్రభుత్వం యిచ్చిన రు 10,000 లలో రు 1,000 లను సమితిలోని ఉత్తమ పంచాయతిగా నిర్ణయించబడిన మానికొండ పంచాయతికి యివ్వటానికి నిశ్చయించినట్లు డాక్టర్ రాయుడు ప్రకటించారు.

సత్యాగ్రహం కొనసాగించనిర్ణయం

కార్యాచరణసంఘంచే కార్యక్రమం ప్రకటన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మార్చి 29:—అదనపు భూమి చట్టం రద్దయేవరకు లేదా పూర్తిగా సవరించబడేవరకు, బంజరు భూములు పేదలకు పంపిణీ అయ్యేవరకు సత్యాగ్రహోద్యమం కొనసాగించాలని అఖిలపక్ష కార్యాచరణ సంఘం తీర్మానించింది. గత మూడురోజులుగా ఈ సమావేశం జరిగింది.

తీర్మానంలో ఇలా పేర్కొన్నది.

"దాదాపు 140 వేల మంది ఇప్పటికే ఈ సత్యాగ్రహం లోపాల్గొన్నారు. 20 వేల మంది అరెస్టయారు. ఏరిలో వేయిమందిని దేశరక్షణ నిబంధనలక్రింద అరెస్టు చేశారు. 400 మందికి శిక్షలు పడ్డాయి. అనేక చోట్ల పోలీసులు అక్రమంగా లాఠీ ప్రయోగాలు గావించారు. బాష్పవాయువు కూడా వదిలారు, ఉద్యమం పట్ల పాలనాపరమైన ప్రతిపట్టుదలలోను హర్తాలు జరిగింది. వేలాది కార్మికులు పూరేగింపులు చేశారు. ప్రముఖులు అనేకమంది నిరాహారదీక్ష వహించారు. అయినా ప్రభుత్వ ధోరణి మారలేదు. లోపలను తొలగిస్తామని ప్రభుత్వం పదే పదే అనడం కేవల ప్రచారమే చెడుగుణ కొర్కిచోట్ల పునఃపరిశీలన గావిస్తున్నారు. కనుక ఉద్యమాన్ని కొనసాగించాలని నిర్ణయిస్తూ ఈ క్రింది కార్యక్రమం అనుసరించ నిశ్చయించడమైనది.

"భూములు కట్టవలసివున్న అన్ని గ్రామాలలో శాంతియుత పికెటింగు; భూమిశిస్తు చెల్లింపు ఏలయినచోట్ల నిలిపివేయడం; 15 రోజుల కోసారి వోటీనునిచ్చి తాలూకాఫీసుల ఎదుట సత్యాగ్రహం; తాలూకా—ఫీర్కా కార్యాచరణ సంఘాల ఎన్నిక; గ్రామాలలో మధ్య పూరేగింపులు; గ్రామాలలో సభలు జరిపి కాంగ్రెసు శాసనసభ్యులకు విజ్ఞాపనలు చేయించడం; పర్యటనకు వచ్చినపుడు మంత్రుల సమక్షంలో ప్రదర్శనలు జరిపించడం."

"ప్రజలంతా ఉద్యమాన్ని బలపరచాలి."

"వ్యవసాయోత్పత్తి, అభివృద్ధి పథకాలకు, అతి ప్రచారము జరుగుతున్న ప్రభుత్వ సహాయం పెద్ద భూస్వాములకు లాభిస్తోంది. లేదా వృద్ధి అవుతున్నది. గ్రామాల్లో రైతు అనబడేవాని స్థితి అధ్వాన్నమైంది.

ఈ చట్టముద్వారా భూమిపైన సర్ ఫార్టిని తొలగించడములోనే కాంగ్రెస్ పార్టీ వారి సోషలిజం స్వభావము వెల్లడి కాగలదు. ఈ చట్టముద్వారా వాణిజ్య పంటలపైన పన్నుకూడా తీసివేయబడింది. ఇందువలన ఆహార ధాన్యాలకు బదులు వాణిజ్య పంటల క్రింద విస్తీర్ణముపెంచి ఆహారధాన్యాల కొరతను సృష్టించే అవకాశము పెద్ద భూస్వాములకు లభిస్తున్నది. ఈ విధంగా ఈ చట్టముద్వారా పెద్ద భూస్వాములకు లాభముకలిగింది. ఆహారధాన్య ఉత్పత్తి దెబ్బతిని ఆహారధాన్య ధరలు విపరీతముగా పెరిగాయి. కేవలం వ్యవసాయంమీద ఆధారపడే రైతుకుభారం ఎక్కువ అయింది. ఇందువలన రాష్ట్రంలోని వ్యవసాయంయొక్క ఆర్థిక వ్యవస్థ చిందరవందర అయింది.

ఇక భూమిపన్ను విషయంలో కనీస రేట్ల నిర్ణయంవలన కొన్ని సందర్భాలలో పెరుగుదల 300% నుండి 600% వరకు ఆవుతోంది. సమగ్రపరిశీలనానంతరం తయారుచేసిన భూమి శిస్తు సంస్కరణల సంఘం సిఫార్సులను ప్రభుత్వము గమనించక పోవడము విచారకరము. కనీసము శిస్తు నిర్ణయించే సందర్భములో భూములు, నీటివనరుల వర్గీకరణకైనా గమనించిపుండవలసింది. నీకవుమ్మడిగా, మెట్టపై 75% మాగాణిపై 100% పన్నుంచడము పరిహరింపదగినదాయెను. ఈ అదనపు శిస్తు చట్టము ఫలితముగా రాష్ట్ర జనాభాలో సూమారు 80 మందిగావుంటున్న వ్యవసాయదారుల దెబ్బతినుటయేగాక తత్ఫలితముగా ప్రజాళికలు, పథకాలు విఫలమవుతాయనే విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకొనదలచాం. ఈ సంవత్సరము ఆహారోత్పత్తి తగ్గవలదు వివిధ ప్రాజెక్టులక్రింద నీటివనరులు అన్ని పూర్తిగా వినియోగించుకోలేక పోవుటను నిరంతర శోషణము ఫలితముగా నిత్యము పెరుగుతున్న ధరలను గమనించవలసిందిగా కోరుతున్నాము.

కార్మిక తరగతులు; నిర్ణీత ఆదాయంపై బ్రతికేవారు చక్కని చలనమవ్వక ఉద్యోగస్థితి అధ్వాన్నముగా వుంటున్నది. వారి సమస్యలు సమస్యలే అంటోతనాజకముగా వుంది. జాతీయ సంపదను పెంచుటయే కార్మికుడు దుబారాల్లోగాని పెట్టుబడుల్లోగాని అల్పాదాయంలో అనస్థపడుతున్నాడు. యజమానులనుండి ఏదైనా కొట్లో గొప్పవస్తే దారిదాపు ధరలను గురించిన లంకోపదేశాలు గుంజబడుతున్నారు. అసమర్థపన్నుల ధరలు పుర్తిగా దారుణమైన మంటలాభము లభించి పరదుస పెరుగుటలేదు. సరుకులను నిల్వచేయడము, దాటుమాటు వ్యాపారము దుర్భరముగా తయారు అయింది. లంచమునైన ప్రభుత్వము ఉద్యోగులకు ఆహారధాన్యాలు, పుత్పత్తి ఖరీదుకు లభించే రుకాణాలను ఏర్పాటు చేయాలి. లేదా వెంటనే జీవనమూల్యములో కరవుభత్యమును పరిమాంచి ప్రభుత్వము కార్మిక వర్గాలను ఈ దుర్భిక్షంలోనే రక్షించవలసి సమయం వచ్చింది. అదనపు శిస్తుకు, ధరల పెరుగుదలవల్ల వృద్ధి అవుతున్న వ్యతిరేకతను ప్రభుత్వమ్ముగురించవలసిందిగా అప్పిలు చేయవలసి వచ్చింది. ఈ సందర్భములో ఈ ఉద్యమం కార్యక్రమాలను

ఒకణానిధి ఎం. ఓ. ల సొమ్ము కైంకర్యం

వ్యక్తులను శిక్షించినట్లు లాల్ బహదూర్ వెల్లడి

న్యూఢిల్లీ, మార్చి 30. జాలరు రాజు పిళ్ళ పేరిట పంపుడిన కొన్ని కురియూర్ల సొమ్మును కైంకర్యం చేసినట్లు తెలుపబడిన వ్యక్తులందరూ శిక్షింపబడినారని నెహ్రూ శాస్త్రి సభలో సమాధానమిచ్చిన మంత్రి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి వెల్లడించారు.

ఈ విధంగా కైంకర్యం చేసుకుండిన సొమ్ము రు 600 అని ప్రారంభంలో సదేహం వ్యక్తపరిచారని సహాయమంత్రి శ్రీమతి లక్ష్మీమేనన్ ఒకరి ప్రశ్నకు సమాధానంగా పేర్కొనగా, ఈ సందర్భంలో పోలీసులు మరియు కొన్ని వ్యక్తిని, న్యూఢిల్లీ లెస్మాసీయుడుని ఒకరిని అరెస్టు చేశారు.

వీరు ఏ రాజకీయపక్షానికైనా చెందినవారా అని ఒకరు ప్రశ్నించగా శ్రీ శాస్త్రివారు సోషలిస్టుపార్టీ, పి. ఎస్. పి, కమ్యూనిస్టు, కాంగ్రెసు పక్షాలలో వేటికీ చెందినవారుకారని జవాబిచ్చారు.

మంత్రి జనసంఘ్ సేవకు చేసిన, ఒకప్పుడు చేయబడినవారు జనసంఘ్‌కు చెందినవారేనా అని ప్రశ్నించగా ఆ విధంగా ఏ కోరారు. వీరిలో వ్యక్తులు చెందినవారు కాని శ్రీ శాస్త్రి ఈ ప్రశ్నకు జవాబివ్వలేదు.

కొత్త పరివర్తన ఋణాలు జారీ

పూర్వంకన్నా వడ్డీ రేట్లు పెంపు

బొంబాయి, మార్చి 30: 1964 జాతీయ ప్రణాళికాఋణాలను, 1964మార్చి శాతం ఋణాలకు కొత్త ఋణాలుగా ఋణాలతో పరివర్తనం చేసుకోగలందుకు వీలుగా కేంద్రప్రభుత్వం నేడు రెండు కొత్త పరివర్తన ఋణాలను జారీచేసింది.

(1) 1970 వాల్పు శాతం ఋణం-అన్నారు ఈ ఋణాన్ని 100 కి 99 గా స్వీకరించుకొని 1970 ఏప్రిల్ 15 న 100 కి 100 గా చెల్లిస్తారు.

(2) 1989 (4½ శాతం) ఋణం-100 కి 100 గా తీసుకుంటారు. 1989 ఏప్రిల్ 15 న చెల్లిస్తారు.

ఈ కొత్తఅప్పులకు వివరాలు ఏప్రిల్ 11 మొదలు 22 తేదీదాకా ప్రారంభమవుతాయి. రైతుఋణాలను కొత్తఋణాలుగా పరివర్తనం కోసినట్లు సౌకర్యాలేవీ ఇస్తారు. ఏప్రిల్ 15 నుంచి వడ్డీ లెక్కవేస్తారు. దీని మీద కాబడిపమ్మవచ్చుతుంది.

లక్షద్వీపులని పిలిచే పగడాలద్వీప సమూహంలోని ఒకగ్రామం దృశ్యం. గత ఏడేళ్లలో ఇక్కడ కొంత సామాజికాభివృద్ధి లభ్యమైంది. ఈ ద్వీప సమూహంలో 19 ద్వీపాలు వున్నాయి.

వ్యాపారంలో ప్రవేశించకుండా ధరలను అదుపుచేయటం ఎట్లా?

రంగాకు స్వరణ్ సింగ్ ప్రశ్న: గిట్టుబాటుకాని చక్కెరమిల్లుల స్వాధీనం

న్యూఢిల్లీ, మార్చి 30:

"వ్యాపారరంగంలో ప్రభుత్వం ప్రవేశించకుండా వినియోగదారుల శ్రేయస్సును కాపాడటం ఎట్లా? అని కేంద్ర ఆహార వ్యవసాయశాఖమంత్రి శ్రీ స్వరణ్ సింగ్ నేడు లోక్ సభలో ప్రశ్నించారు.

దేశంలో గిట్టుబాటుగా లేని చక్కెర మిల్లులను ప్రభుత్వస్వాధీనం చేసి వీటికి యివ్వనున్న ఆర్థికసహాయం అమితంగా ఉండబోయే పక్షంలో వాటిని ప్రభుత్వం స్వాధీనం చేసుకొనవచ్చునని ఆయన స్పష్టమైన ఒక సూచన చేశారు.

సహకారరంగంలో కొత్తగా 20 చక్కెర ఫ్యాక్టరీల స్థాపనకు లైసెన్సులు యివ్వటానికి ఆహార వ్యవసాయ శాఖ నిర్ణయించిందనిగూడా ఆయన ప్రకటించారు.

శ్రీ ఎన్. జి. రంగా (స్వతంత్రపార్టీ) మధ్య మధ్య తమ వరుసగానికి అడ్డు తగులుతూవుండగా శ్రీ స్వరణ్‌సింగ్ మాట్లాడుతూ, వందేళ్లే రైతుకు గిట్టుబాటుకాని అర్థికస్థాయిదాటి ధరలు పడిపోకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ వ్యాపారాన్ని సమర్థించేవారు ఒకవైపు కోరుతూనే, మళ్లీ వినియోగదారుల శ్రేయస్సును రక్షణ కల్పించాలని అంటారని, ఈ రంగంలో ప్రభుత్వం ప్రవేశించకుండా యింకోవిధంగా ఈపనిని ఎట్లా సాధించాలో తెలియటంలేదని మంత్రి అన్నారు. కనీసధరలను నిర్ణయించటంలో ప్రభుత్వ అంతర్యాన్ని వివరిస్తూ, ధరలు పడిపోయినప్పుడు ఉత్పత్తిదారులు నష్టపోతుంటే చూస్తూ వుండటంలేదనీ మంత్రి అన్నారు. కనీసధరలను నిర్ణయించటంలో ప్రభుత్వ అంతర్యాన్ని వివరిస్తూ, ధరలు పడిపోయినప్పుడు ఉత్పత్తిదారులు వివరీతంగా దెబ్బతినకుండా చూడటంలోనే ప్రభుత్వము జాగ్రత్త తీసుకుంటుందన్నారు.

తన మంత్రిత్వశాఖ బడ్జెట్ పద్దులపై రెండురోజులపాటు జరిగిన చర్చకు సమాధానం యిస్తూ మంత్రి యింకా కొనసాగిస్తూ చెప్పారు. "గిట్టుబాటుకాని చక్కెరమిల్లులను కొనటం చటం, లేక నిలిపివేసే విషయంలో ఈ అంశాన్ని పరిశీలిస్తున్నసంఘం నివేదిక అందిన తరువాత తుదినిర్ణయాన్ని తీసుకోవటం జరుగుతుంది.

అదనంగా 6 లక్షల టన్నుల చక్కెర ఉత్పత్తి

"సహకారరంగంలో కొత్తగా 20 చక్కెర ఫ్యాక్టరీలను నెలకొల్పటానికి మరో 20 ఫ్యాక్టరీల విస్తరణను అనుమతించాలని ఆహారవ్యవసాయశాఖ నిర్ణయించింది. దీనివల్ల చక్కెరఉత్పత్తి అదనంగా 6 లక్షల టన్నులు హెచ్చుతుంది. ప్రభుత్వ లైసెన్సింగ్‌సంఘం, యీప్రతిపాదనలను లాంఛనంగా ఆమోదించటంతోనే కొద్దివారాల్లో, యీ ఫ్యాక్టరీల విస్తరణకు ప్రభుత్వం అనుమతిస్తుంది. కొత్త ఫ్యాక్టరీలు మొత్తం మూడు లక్షల టన్నుల సంచదారను ఉత్పత్తిచేయగలవు.

ఈ సంవత్సరం 26-27 లక్షల టన్నుల సంచదార

ఈ సంవత్సరం 26-27 లక్షల టన్నుల దాకా చక్కెర ఉత్పత్తిగాగలదని భావిస్తున్నట్లు మంత్రి చెప్పారు. దిల్లీలు, ఇండియా పారిశ్రమిక విధించబడిన రవాణా నిర్బంధాలను తొలగించవలసిన కోర్కెను మంత్రి తిరస్కరించారు.

చక్కెర కనీస యిస్తుటి రేటుప్రకారం కొనుగోలు ఎక్కువ, పండ్లు, పువ్వుల్లాంటి ప్రత్యేక కార్యాలకు మరో 60 వేల టన్నుల సంచదార మిగులుతుంది అన్నారు.

ఈ పరిస్థితి తనకు సమంతగా సుఖంగా లేదంటూ యీ సంవత్సరం, త్రిందటి సంవత్సరం కంటె దాదాపు అయిదులక్షల టన్నులు అధికంగా అభ్యంకాగలదన్నారు. ఇది మనము ఆలోచించేదేకు ఉండదు. ఈ కారణం చేతనే క్రిందటిసారి చక్కెర విడుదల చేసినప్పుడు రాష్ట్రాల సప్లయిలను అయిదుశాతం కోసి చేయవలసి వచ్చింది.

ప్యాక్టరీలకుమధ్య చేసిన చక్కెరకు చెల్లించే మొత్తాలకు ఎప్పటికప్పుడు చెల్లించేసే విషయంలో కొందరు సభ్యులు వ్యక్తంచేసిన ఆందోళనను తాను గూడా పంచుకుంటున్నానన్నారు

చక్కెర ధరలో 86 శాతం రైతుకు

ప్రస్తుతం చక్కెర ధరలో 86 శాతం రైతులకు చెల్లింపబడుతున్నది. మిగతా మొత్తం గూడా ఎప్పటికప్పుడు చెల్లించ జరగటట్లు చూడటంలో తాను శాయశక్తులా కృషి సాగిస్తానన్నారు.

నాల్గవ ప్రణాళికలో చక్కెర లక్ష్యం: 50 లక్షల మెట్రిక్ టన్నులు

చక్కెర ఉత్పత్తికి నాల్గవ ప్రణాళిక లక్ష్యం, దాదాపు 50 లక్షల టన్నులకు పెంచగలమని తాము సంకల్పించినట్లు శ్రీ స్వరణ్ సింగ్ తెలిపారు.

ఆహార పరిస్థితి

తరువాత ఆహారపరిస్థితిని ప్రస్తావించి, లోక్ సభలో సైర్యభావాన్ని వ్యక్తపరచటం సమర్థనీయం కాదని ఆహారమంత్రి చెప్పారు. ఈ సంవత్సరం బియ్యం ఉత్పత్తి 364 లక్షల టన్నులదాకా ఉంటుంది. 1962-63లో ఉత్పత్తి కంటె యిది 12.5 శాతం అధికం. మామూళ్ళు అయిన వెంటనే. అదనపు ఉత్పత్తిదృష్ట్యా బియ్యపు ధరలు హెచ్చుస్థాయికి పోవటం ఎంతమాత్రం సమంజసంగాలేదు.

గోధుమసేకరణను ముమ్మరించి, మధ్యప్రదేశ్‌లోను మహారాష్ట్రలోనికొన్ని ప్రాంతాల్లోను కొత్తపంటలు రావటం ప్రారంభమైందనీ, బీహార్ ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, పంజాబ్ రాష్ట్రాల్లోగూడా త్వరలో రాగలదని ఆహారమంత్రి చెప్పారు.

కొత్తపంట రావటంతో గోధుమధరలు గూడా తగ్గటం ఆరంభించాయనీ, క్రమంగా అవి యింకా తగ్గుతాయనీ అన్నారు.

గోధుమ మండలాల వీరు టుపల్ల తరుపు వారుగులను పరిమితం చేసి సప్లయిలను వ్యవస్థీకరించటంలో ప్రభుత్వానికి సహాయకరంగా ఉండగలదని ఆయన వివరించారు.

సంఘవిద్రోహులై సధాన్యపు వ్యాపారులకు హెచ్చరిక

సంఘ విద్రోహులై ఈ ఆహారధాన్యాల వ్యాపారస్థులను హెచ్చరిస్తూ, వ్యాపారులు ఇబ్బందులు ఎవరిస్తే చేస్తారని భయపడవలసిన అగత్యం లేదనీ, అయితే వారట్లా ప్రవర్తిస్తేనప్పుడు వారికట్లు ఏకపక్షమైన పాలసీలు తాను చూపవలసిన అవసరం రేపని శ్రీ స్వరణ్‌సింగ్ వివరం చేశారు. దేశభద్రతకు ఒక ధర్మాన్ని ఎరుపు పిటించి ఎంచి ఉంటుందన్నారు.

ధరలు పెరిగేటప్పుడు హెచ్చుతగ్గులకు లోనైనప్పుడు పంచిణీ సమర్థంగా జరిగేటట్లు పంచిణీకి సంబంధించిన కీలకమైన అంశాలను ప్రభుత్వం తన అజమాయిషీలో తీసుకొనవలసి వస్తుందన్నారు.

షేక్ అబ్దుల్లా విడుదలపై ఇంకా నిర్ణయం జరగలేదు

తనపై కేసును ఊరికే సాగతీస్తున్నట్లు న్యాయస్థానంలో అబ్దుల్లా ఫిర్యాదు

న్యూఢిల్లీ, మార్చి 30: షేక్ అబ్దుల్లాను వెంటనే విడుదల చేస్తారంటూ పత్రికలలో పడుతున్న వార్తలు నిరాధారమైనవని ఇప్పటి అభిజ్ఞవర్గాలవారు చెప్తూంటున్నారు.

ఫిబ్రవరి నెలలో అధికారంలోకి వచ్చిన తగ్గరమంచి సాదిక్ ప్రభుత్వం షేక్ అబ్దుల్లా విడుదలను గూర్చి ఆలోచిస్తున్న మాట నిజమే అయినా ఇంకా ఆ విడుదల విషయమై ఇంకా నిర్ణయం జరగలేదని వారు అంటున్నారు.

ఒకటి రెండు రోజులలో షేక్ అబ్దుల్లాను విడుదల చేయవచ్చునని కొన్ని పత్రికలు వార్తలు ప్రకటించాయి. ఈ వార్తలు నిజం కాదని, అవి నిరాధారమైనవని ఈ వర్గాల వారు అంటున్నారు. షేక్ అబ్దుల్లా విడుదల సమస్యపై కేంద్రం నెహ్రూ నిపుణులతో జరిపిన కేంద్రమంత్రి శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి చర్చలు జరిపి ఉన్నారు. రాష్ట్ర ప్రభుత్వము, కేంద్రప్రభుత్వమును కూడా షేక్ అబ్దుల్లాను సత్యమైనంత త్వరలో విడుదల చేయడం తగదని భావిస్తున్నారు. అయితే ఇప్పుడు షేక్ అబ్దుల్లాపై విచారణ జరుగుతున్నది. ఈ విచారణ పట్ల నిర్దుష్టమైన అన్ని సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిశీలించవలసి ఉంటుంది. అట్లా పరిశీలించాకనే ఈ వ్యవహారంలో సరైన నిర్ణయానికి రాష్ట్ర ప్రభుత్వం రాగలదు.

రాజాజీ విజ్ఞప్తి

ఇది ఇట్లా వుండగా షేక్ అబ్దుల్లాను విడుదల చేయవలసిందని, ఆయనను విడుదల చేస్తే, భారత విదేశాంగ విధానానికి పట్టిన ఒక జాడ్యం కొంతవరకు వదలగ అవుతుందని శ్రీ రాజగోపాలాచారి నేడు ఇచ్చట జరిగిన అఖిలభారత కిసాన్‌సమ్మేళనంలో మాట్లాడుతూ అన్నారు.

శ్రీ రాజగోపాలాచారి ఇంకా ఇట్లా అన్నారు: ఒక వ్యక్తిని, ఆరునెలపై ప్రత్యేక ఆదేశాలను పూరికి పొడిగిస్తూ నిర్బంధంలో ఉంచడం ఏగ్గ చేయవని. ఇప్పుడు ఈ విషయమై ఒక తీర్మానం చెయ్యాలని నేను ఈ సభవారిని కోరాను, గాని షేక్ అబ్దుల్లాను విడుదల చేస్తే దేశానికి ఎంత మేలు జరుగగలదని మాత్రం చెప్పగలను."

జాన్మీర్ ప్రభుత్వం ఆలోచన

జమ్మూ నుంచి వస్తున్న వార్తలనుబట్టి శ్రీ అబ్దుల్లా విడుదలను గూర్చి కాశ్మీర్ ప్రభుత్వం ఇంకా ఎటువంటి నిర్ణయము చేయలేదని తెలుస్తున్నది. ఇప్పుడు ఈ వ్యవహారంలో ఈ ప్రభుత్వం ఎటువంటి నిర్ణయాన్ని చేసినా, దానిని ఆ ప్రభుత్వం కాశ్మీరు కుట్రదారులను సమర్థిస్తున్న ప్రాసిక్యూటర్లకు తెలియరాదనుకుని ఉంటుంది. అంతేకాక ఈ కేసును విచారిస్తున్న ట్రయల్ న్యాయమూర్తి శ్రీ ఎం.కే.టిక్కూ, ఆ కేసు ఉపసంహరణకు అనుమతించవలసి ఉంటుంది. షేక్ అబ్దుల్లా పేర ఉన్న ఆరోపణల ఉపసంహరణకు అనుమతించవలసి ఉంటుంది.

ఇదివరకు ఇట్లా ఆలస్యం అవటానికి కారణం ఏమిటంటే కేసు చాలాకాలం విచారణ నేడు తరిగి ప్రారంభం అయినప్పుడు- ప్రాసిక్యూషన్‌వారు కేసును వారికే సాగదీస్తున్నట్లు—షేక్ అబ్దుల్లా నేడు కోర్టువారికి విన్నవించుకున్నారు.

కేసు విచారణ ఇట్లా ఆలస్యం అవటానికి కారణం ఏమిటంటే డబ్బు లభించకపోవటం, అవసరమైన సాక్షులు దూరపు ప్రదేశాలలో ఉన్నవని చెప్పారు.

"ఇప్పుడు ఆరుగురు సాక్షులను విచారణలు పిలవబడ్డారు. ఒక సందర్భంలో నాకు చెప్పడం ఆపేస్తే వీడు. ఈ కేసు తొందరగా పూర్తి కావాలని నా కోరిక" అభిలాష."

న్యాయ నిర్వహణలో జాప్యాల నివారణ

న్యూఢిల్లీ, మార్చి 29: న్యాయ నిర్వహణలో జాప్యాలు నివారణకు భారత న్యాయవాద సంఘం అధ్యక్షుడు ఎన్నికైన గోపీ చెట్టి సూచనలు చేసింది. సివిల్ దావాల విచారణలో ప్రస్తుత వ్యవస్థాపాలు ఎన్నో మార్పులు ప్రవేశపెట్టి పరిష్కారం ప్రారంభించబడాలనీ, ఆర్థిక నిర్వహణకు ఒక గడువు నిర్ణయించవలసిందని గోపీ సూచించింది. నేరాల దర్యాప్తులో లభించిన శాస్త్రీయ పద్ధతులు పాటించాలని వారింది. కేసుల సత్వర పరిష్కారానికి న్యాయశాఖను కార్యశాఖ నుంచి వేరుచేయాలని అభిప్రాయపడింది.

న్యాయవిషయాల సంఘం సూచించినట్టు జైళ్లలో కేసుల ప్రాసిక్యూషన్ ఏర్పాటు కావాలని పేర్కొంది. సంవత్సరాలు రు. 500 గా. పెరుగుతూ అన్నవి ఒక తనాదాయం పొందిన విధంగా అధికారి నిర్వహణ జరగాలని కోరింది.

బాప్తిస్తానికి జోర్డాన్ జలం

అమ్మాన్, మార్చి 30: ప్రపంచంలో అన్నిదేశాలలోను క్రైస్తవ శిశువుల బాప్తిస్మానికిగాను జోర్డాన్ నదిజలాన్ని సీసాలో పోసి సప్లయి చేయడానికి జోర్డాన్ ప్రభుత్వం ఒక ప్రత్యేక శాఖను ఏర్పాటుచేసింది.

వేలకొలది సీసాలలో ఈ జలాన్ని పోసి, ఆ సీసాలను ప్రపంచం అంతకు శాఖ సరఫరా చేస్తుంది.

కువైట్ నుంచి భారత్‌కు పెట్రోలియం సరుకులు

కొనుగోలుకు సమ్మతి: ఆర్థిక సహాయంపైగూడా ఏర్పాట్లు

అమ్మాన్, మార్చి 31: కువైట్‌లో పెట్రోలియం సరుకులను కువైట్ ప్రభుత్వం సరఫరాచేస్తూ పెట్రోలియం ఉత్పత్తి నేపథ్యంలో సరఫరాను కొనడానికి భారత ప్రభుత్వం అంగీకరించింది.

భారత వ్యాపారమంత్రి కువైట్ పర్యటన అనంతరం వెలువడిన సమష్టి ప్రకటనలో ఈ విషయం తెలియజేయబడింది. అంతేగాక కువైట్ ఎగుమతి కొన్ని ప్రత్యేకాంశాల పద్ధతులు పాటించేటట్టు, పరిణామము మరియు మార్పులకు భారతదేశం అంగీకరించింది.

ఈ ప్రయోజనం ఈ ప్రాజెక్టుల నిర్వహణలోనికి ఆ ప్రాజెక్టులకుగాను కాంట్రాక్టు డిప్రధ్యాం అవసరాలను గూర్చిగూడా పరిశీలన చేస్తారు:

కువైట్, భారతదేశాలమధ్య వాణిజ్యాన్ని అభివృద్ధి చేసుకోవాలని, ఆర్థిక సంబంధాలను పెంపొందించుకోవాలని గూడా నిర్ణయించుకోబడింది. కువైట్ ప్రాజెక్టులకు భారతదేశం అర్థికసహాయం చేస్తుంది.

భారతదేశంలో పరిశ్రమం లభివృద్ధికి కువైట్ దనసంతులు డబ్బు సమకూర్చే విషయమై గూడా ఈ ప్రకటనలో ప్రస్తావించబడింది.

భోపాల్ భారీవిద్యుత్ కర్మాగారం మూసివేత

కార్మిక అశాంతి ఫలితం: లోక్‌సభలో ప్రకటన: 54 గురి అరెస్టు

భోపాల్, మార్చి 30: విధ్వంసక చర్యలు జరుగకుండా జాగ్రతకోసం ఈ తెల్లవారుజామున భారీ విద్యుత్ పరికరాల కర్మాగారాన్ని నిర్వాహకులు మూసివేయడంలో అక్కడి పని చురుగ్గా నిలిచిపోయింది. దుష్కృత్యాలు జారీ అయ్యేవరకు ఈ కర్మాగారం మూసివేయబడే వుంటుంది.

గత వారంరోజులుగా ఈ కర్మాగారంలో క్రమశిక్షణారాహిత్యం కనిపిస్తూ వచ్చింది. ఇప్పుడు మొత్తం 11 వేలమంది సిబ్బంది విధులకు హాజరుకావటంలో అలసత్వం ఎంత నిర్మానుష్యంగా వున్నదో. రక్షణసిబ్బంది వచ్చుకోవటమేగాక 144 వ సెక్షన్ అమలులో వున్నందున పర్మిట్లుగల కొందరికి ఇస్తున్నారు. వీరిచేత లాన్డ్రీలలోను, డిస్పెన్సరీలలోను, పనులు చేయిస్తున్నారు.

కార్మికులలో కొందరు సాగిస్తున్న ఈ ఆందోళన సందర్భంలో పోలీసులు నేడు 44 గురిని అరెస్టుచేశారు. దీనితో మొత్తం అరెస్టయినవారి సంఖ్య 54. గత్యంతరాలు ఏర్పడ

గంటల పంచాంగం

శ్రీ క్రోధి నం॥ అధిక వైశాఖ బ॥ చవితి బుధవారం

1964 సం॥ ఏప్రిల్ 1 బుధవారం బు॥ చవితి ప. 2-30; విశాఖ ప. 8-30; వర్జ్యం ప. 1-0 ల 2-48 కు.

బ॥ పంచమి ఏప్రిల్ 2 గురువారం గు॥ పంచమి సా. 5-2; అనూరాధ ప. 11-29; వర్జ్యం సా. 5-49 ల 7-37 కు.

ఆంధ్రపత్రిక

ఉరులేయని మొనరించిన
నరవరి యుత్సవమును తన మనంబునకగు దా
రొరులకు నవి పేయకునికి
నరయణము నరమధర్మవభవముఁ కెల్లన్.
(మహాభారతము)

శ్రీ క్రోధి నం॥ అధిక వైశాఖ బ॥ చవితి బుధవారం

తెలుగువారి కోరిక : కేంద్రం చిన్నచూపు

బర్మా, మలయా, ఫిజీ, మారిషస్ మొదలైన విదేశాలలో ఆంధ్రులు చాలామంది వున్నారు; వారివల్ల భారత ప్రభుత్వానికి, విదేశాలలో వుంటున్న ఇతర భారతీయుల వల్ల ఏర్పడినటువంటి సమస్య లేమీ లేవు. ఆయా రాజ్యాల మధ్య తగాదాలకుగాని, ఇతర విధమైన చిక్కుసమస్యలుఏర్పడడానికి గాని అక్కడి ఆంధ్రులు కారణం కావడంలేదు. అయితే, అందరికీ వున్నట్లే వారికి కూడా కొన్ని కోర్కెలు వున్నాయి. అవికూడా ఏమంత పెద్దవికావు; అంతేగాకతగాదాలకుదారితీసేవి కూడా కావు. వాటిలో ముఖ్యమైనది ఆకాశవాణి ప్రసారాలకు సంబంధించినది. తమిళం మొదలైన భాషలలో విదేశీ ప్రసారాలు చేస్తున్నట్లు తెలుగు కార్యక్రమాలను కూడా తమ ఆనందం కోసం ప్రసారం చేయవలసిందని వీరు కోరుతున్నారు

ఈ కోరిక ఇప్పటిదికాదు; గత కొన్ని సంవత్సరాలుగా ఇదితరుచు వినవస్తున్నది. బర్మా ఆంధ్రులు భారత ప్రభుత్వానికి, భారత ప్రభుత్వ సమాచార బ్రాడ్‌కాస్టింగ్ శాఖ మంత్రులకు ఈ విషయమై విన్నవించుకొని వున్నారు. కాని ఇంతవరకు ఈ విషయం కేంద్ర ప్రభుత్వం అదరణను పొందలేక పోయింది అంటే అందుకు కారణమేమీ కన్పించదు. కేంద్రం అక్కడి తెలుగువారి అవసరాలను, వారి భావనను చిన్నచూపు చూస్తున్నదనే అనిపిస్తుంది.

విదేశాలలోవుంటున్న భారతీయుల సౌకర్యార్థం ఇట్టి ప్రసారాలను ఆంధ్రేతర భాషలలో ప్రభుత్వం కొనసాగించకుండా వున్న పక్షంలో ఈ ప్రశ్నే రాదు; ప్రభుత్వం అట్లా చేయడంలేదు. తమిళం, గుజరాతీ, కొంకణి మొదలైన కొన్ని భాషలలో ఈ ప్రసార కార్యక్రమాలను నిర్వహిస్తున్నది. ఒక్క తెలుగు కార్యక్రమ ప్రసారాలనే నిరాకరణ చేస్తున్నది; ఇది విపరీతమనే చెప్పాలి.

విదేశాలకు తెలుగు ప్రసారాలను ఎందుకు నిరాకరించడం జరుగుతున్నదీ వివరిస్తూ ఈ మధ్య కేంద్ర సమాచారమంత్రి శ్రీ సిన్హా శ్రీ రంగాగారికి వ్రాసిన లేఖలో కొన్ని కారణాలను చూపించారు. జాగ్రత్తగా పరిశీలిస్తే, అందులో ఒక్కటీ సహేతుకమైనదిగా కన్పించదు. నిచ్చితం ఏమంటే దేశంలో జాతీయభాషగా గుర్తింపుపొందిన 'హిందీ' భాషకు వున్న ప్రాధాన్యం నాలుగు కోట్లమంది ప్రజలు మాట్లాడే తెలుగుకు లేదన్నట్లు ఆయన వాదించడం చాలా ఆశ్చర్యం కలిగిస్తుంది. అంతేగాక, తమిళ కార్యక్రమాలలో 50% సంగీతం తెలుగులోనే వుంటుందనడంలోకూడా అర్థం లేదు. నిజంగా ఆ తమిళ కార్యక్రమంలో 50 శాతం తెలుగుకు సంబంధించినదే అయినట్లు, అంతమేరకు విదేశాలలోని తెలుగువారు కోరుతున్నట్లు వారి అభిలాషమేరకు వారికి సంబంధించిన కార్యక్రమాలనే ఆకాశవాణిలో నడిపించవచ్చు. అప్పుడు కాలముతో పాటు సాంకేతికమైన ఇబ్బందులు ముదలైనవికూడా తీరిపోతాయి.

విదేశాలకు ప్రసారంచేసే కార్యక్రమాలలో తెలుగును చేర్చడం లేదంటే, విదేశాలలో వున్న తెలుగువారిపట్ల కేంద్రం ప్రదర్శిస్తున్న నిరాదరవైఖరే గాక, జాతీయభాషలజాబితాలో రాజ్యాంగంలో సేర్కొన్న తెలుగుభాషను అవమానిస్తున్న లక్షణం కూడా వ్యక్తం అవుతుంది. అంతేగాక ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము, పార్లమెంటులోని ఆంధ్రసభ్యులు ఈ విషయమై తగినంత పట్టుదలతో పనిచేయడంలేదని కూడా విదితం అవుతుంది కేంద్ర ప్రభుత్వం కొన్నికొన్ని కారణాలను పురస్కరించుకొని ఇటువంటి విషయాలలో ఎరమనిరాదరణపూర్వకంగా వ్యవహరించడం సహజమే కాని, పార్లమెంటులోని ఆంధ్ర సభ్యులు, ఆంధ్ర ప్రభుత్వము ఈ విషయంలో నిర్లిప్తంగా వుండడంమాత్రం తగిన పనిగా కన్పించడంలేదు. విదేశాలకు తెలుగు ప్రసారాలు ప్రారంభం అయ్యేంతకు ఇక మీద అయినా వీరు గట్టిగా కృషి చేయవలసివున్నది.

యు. పి. తగాదా విచారణ: తేదీ నిరయం నేడే

ముందు కార్యక్రమం గురించి విధాన్‌సభ తీర్మానం

లక్నో, మార్చి 30 యు. పి. లో వచ్చిన విధాన్‌సభ-హైకోర్టు తగాయిదాలూలు ప్రాథమికదర్యం ఏప్రిల్ 1 న జరుగవచ్చునని తెలిసింది. రాష్ట్రపతి ఈ వ్యవహారం సుప్రీంకోర్టుకు నివేదించవుద్దేశించడం తరువాత ఆ దేశాలు స్వీకరించేనిమిత్తం ఆ రోజున మోజరు రావలసిందిగా అటార్నీ జనరల్‌కు నోటీసు ఇవ్వబడుతుంది. విచారణకు తేదీని ఆ లోపే నిర్ణయిస్తారు.

సుప్రీంకోర్టుకు ఐదు అంశాలు నివేదించబడినాయి. వాటిలో శాసనసభ ధిక్కారం లేక హక్కుల ఉల్లంఘన జరిగిన సందర్భంలో పీఠమున దర్యాప్తును హైకోర్టు స్వీకరించే న్యాయమూర్తి శాసనసభను ధిక్కరించినట్లవుతుందా? అప్పుడు ఆ న్యాయమూర్తిపై శాసనసభ చర్య తీసుకోవచ్చా? అన్న అంశాలకట్ట ముఖ్యమైన.

సభాపతుల సభాపతి శ్రీ మదన్ మోహన్ మాలవ్యా నేడు అర్థరాత్రి నిర్ణయంలో మాట్లాడుతూ రాష్ట్రపతి తీసుకున్న నిర్ణయంలో జోక్యం కలిగించుకోవడం ఉద్దేశించలేదని పేర్కొన్నారు. సభా హక్కులకు భంగం కలుగుతుందని భావించిన న్యాయమూర్తులు తమ తీర్పులను ఆలోచించి, తమ తీర్పులను ఉపసంహరించుకోవలసి వస్తుందని ఆయన అన్నారు. సభ్యులు తమ తీర్పులను ఉపసంహరించుకోవడం కేవలం గౌరవ సూచకమే అవుతుందని ఆయన అన్నారు. ఈ విషయంలో సభ ఏ నిర్ణయం తీసుకున్నదీ ఆయన వివరించలేదు. ఈ విషయంలో సభ ఏ నిర్ణయం తీసుకున్నదీ ఆయన వివరించలేదు. ఈ విషయంలో సభ ఏ నిర్ణయం తీసుకున్నదీ ఆయన వివరించలేదు.

చిలీ రాజకీయాలు

శ్రీ యూ యీ వేగా

చిలీలో ఎన్నికలు రాబోవు సెప్టెంబరులో జరుగనున్నవి. అయినా ఇప్పటి నుండే అన్ని పార్టీలు ప్రచారం ప్రారంభించి ఉన్నవి. ఎనాటికానాడు ప్రచారపు సందడి ఎక్కువగా ఉన్నది. ఎన్నికయిన అభ్యర్థులు ఆరు సంవత్సరాలు ఉద్యోగపోరాటం అనుభవిస్తారు. కాబట్టి ఎవరికి వారు ఎన్నికల విజయానికి పునాది వేసికొనే ప్రయత్నిస్తున్నారు. గెలిచిన వెంటనే ఆరు సంవత్సరాలు అధ్యక్ష పదవి అలంకరించడమేకాక సుంప్రదాయాన్ని వినియోగించే అధికారాన్నీ ఇంకా ఇతర ఉన్నతాధికారాలను చేపట్టవచ్చు. చట్ట నిర్మాణానికీ, సుంప్రదాయాలు అదుపులో ఉంచడానికీ చట్ట సభలకు హక్కు ఉన్నప్పటికీ, ప్రభుత్వ విధానాలు రూపొందించడం,

హిందూస్త్రీలతో పాక్ వాణిజ్య వ్యాపారం

పరిశీలనకు భారత దౌత్యప్రతినిధికి ఆదేశం; లోక్‌సభలో లక్ష్మీమేనన్ వెల్లడి

న్యూఢిల్లీ, మార్చి 30:

తూర్పు పాకిస్థాన్‌లో అపహరణకు గురైన హిందూ స్త్రీలను రప్పించి వారిని అప్పగించేయడానికి అరవై రాజ్యాంగాలు సంప్రదిస్తున్నారని పత్రికలలో వచ్చిన వార్త నిజమో, కాదో పరిశీలించ వలసిందిగా భారత ప్రభుత్వం తూర్పు పాకిస్థాన్‌లోని భారత డెప్యూటీ హైకమీషనరుకు లేఖ వ్రాసిందని నేడు లోక్‌సభలో విదేశాంగ శాఖ సహాయమంత్రి శ్రీమతి లక్ష్మీమేనన్ వెల్లడి చేశారు.

మార్చి 10 వ తేదీ, 11 వ తేదీల మధ్య ఢాకా నగరంలో జరుగుతున్న సంఘటన ఒకటి జరిగినట్టు ప్రభుత్వానికి తెలుసునని, ప్రభుత్వం వెంటనే జిల్లా స్థాయిలో పాకిస్థాన్ ప్రభుత్వానికి తన అభ్యర్థన తెలియచేసిందని ఆమె తెప్పారు.

ప్రభుత్వం కంత ముఖ్య విషయాలలో నిజాన్ని తెలుసుకోవటంలో 'జాప్యం' చేస్తున్నందుకు అనేకమంది ప్రతిపక్ష సభ్యులు ఆక్షేపణ తెల్పారు.

అస్త్రీలు ఎక్కడకు ఎవరిచేత్తో రోసూటిగా అదేశాలలోనే ప్రభుత్వం దర్యాప్తులు చేయాలని కోందరు సూచించారు.

పత్రికావార్తలోని ప్రతిపాదిక అంశాలు నిజమని తేల్చుకుచేతరకు అలా చేయటం సమంజసంకాదని శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి తెల్పారు

రేణూ చక్రవర్తి సూచన

పాకిస్థాన్‌కు సాంఘిక సంక్షేమ కృషిని సాగిస్తున్న మహిళా ప్రతినిధివర్గాన్ని పంపాలని పాక్, భారత దేశాంగమంత్రులు సమావేశమైనప్పుడు ఈ ప్రతిపాదనను పరిశీలించాలని శ్రీమతి రేణూచక్రవర్తి సూచించారు

ఈ సూచనను గూర్చి పరిస్తారని శ్రీ శాస్త్రి జవాబిచ్చారు.

ఈ విషయం ప్రభుత్వానికి తెలియచ్చి వారం, పది రోజులు మాత్రమే అయినదని శ్రీ శాస్త్రి తెల్పారు. తూర్పు పాకిస్థాన్‌లోని భారత డెప్యూటీ హైకమీషనరును ఈ విషయమై పరిశీలన చేయవలసిందిగా కోరామని, అయితే అక్కడనుండి భారత్‌కు వస్తున్న కాందిశీకులు వచ్చి ఆయనకు ఎక్కువగా ఉన్నదని, అయినా తొందరలో జవాబు వస్తుందని ప్రభుత్వం ఆశిస్తున్నదని ఆయనచెప్పారు.

కాందిశీకుల విషయమై ఎటువంటి వార్తలను అణగద్రొక్కే ఉద్దేశం ప్రభుత్వానికి లేదని శ్రీ శాస్త్రి చెప్పారు. వారు తీవ్ర మైన బాధలకు గురియైనమాట నిజమని, ఈ సందర్భంలోనే ప్రధానిదేశాంగమంత్రుల సమావేశాన్ని పాకిస్థాన్‌కు సూచించారని ఆయన తెల్పారు.

పూర్తి సమాచారాన్ని తెల్పకుండా కాస్త కాస్తగా ఈ విధంగా చెప్పటం ప్రజల మనస్సులో అందోళనను, కోపాన్ని కల్గిస్తున్నదంటూ డాక్టర్ రామ మనోహర్ లోహియా పాయింటు ఆఫ్ ఆర్డర్‌ను లేవదీశారు.

సభాపతి దానిని త్రోసిపుచ్చారు. అయితే ప్రభుత్వం తొందరలో సభకు ఈ విషయమై సమాచారాన్ని అందచేయగలదని ఆశిస్తున్నామని సభాపతి అన్నారు.

ఆ మీదట వచ్చిన అనుబంధ ప్రశ్నలను సభాపతి అనుమతించ లేదు.

కుర్సెలా స్టేషనుపద్ద జరిగిన సంఘటన

మరికొన్ని వివరాలు : హంతకుడు పాకిస్తానీ

కథియవాడ్, మార్చి 29 : గత గురువారంనాడు ఒక రైలుపెట్టెలో పోటుకోసం జరిగిన కలహం సందర్భంలో కత్తిపోటుకు గురయై మరణించిన స్త్రీ, ఆమెతోపాటే కత్తిపోటుకు గురియైన ఆంధ్ర రిజర్వుపోలీసు భార్యకాదని, అతని స్నేహితుని భార్యయనీ తెలిసింది. ఆ స్నేహితుడు ఢిల్లీలో పి.డబ్ల్యు.డి లో పనిచేస్తున్నాడు. సెలవ దొరకని కారణాన భార్యను, బిడ్డను, అతనివెంట ఆంధ్రలోని ఆమె పుట్టింటికి పంపించాడని తెలిసింది.

ఇంకో విశేషంకూడా తెలియచ్చింది. ఆ దుండగుడు—అతనిపేరుకూడా నలుగురూకలిసి ఆ పెట్టెలో అక్కడికక్కడే చంపివేశారు భారతీయుడుకూడని, పాకిస్తానీ అని పోలీసులు అనుమానిస్తున్నారు.

కుర్సెలా స్టేషనుపద్ద జరిగిన ఈసంఘటన ఫలితంగా మొత్తం 6 గురు చనిపోయారు. 40 మంది గాయపడ్డారు. కర్నూలు పత్రికలందుకూడ పృచ్ఛిస్తూ పోలీసులు 76 మందిని అరెస్టుచేశారు.

పూర్తి యూనిట్టుగాలో చాలా కత్తులను, బాకులను, పెద్ద పదునైన చాలవాటిని పోలీసులు ఈవారంలో స్వాధీనంచేసుకున్నారు. ముగ్గురిని అరెస్టుచేశారు.

సెనెటర్ కెనెడీ ప్రకటన

వాషింగ్టన్, మార్చి 30 : అధ్యక్షుడు జాన్‌సన్, ఆటార్నీజనరల్ రాబర్ట్ కెనెడీల మధ్య ఎటువంటి పొరపాటు లాలేవని సెనెటర్ ఎడ్వర్డ్ కెనెడీ నిన్న ఒక టెలివిజన్‌గోష్ఠిలో పేర్కొన్నారు.

అధ్యక్షుడు జాన్‌సన్ అంటే అటార్నీ జనరల్‌కు గౌవ్వ గౌరవం అనిగూడా ఆయన తెల్పారు.

జనరల్ గ్యాని

నికోసియా, మార్చి 30 : సైప్రస్ జనరల్ గ్యాని నిన్న సైప్రస్ అధ్యక్షుడు మకారియోస్‌ను కలుసుకున్నారు.

17 వ రాజ్యాంగం సవరణ బిల్లు

పార్లమెంటుపద్ద కిసాన్ల అనుమతి ప్రదర్శన

న్యూఢిల్లీ, మార్చి 30: రాజ్యాంగ మూలసూత్రాలకు విరుద్ధమైన 17 వ రాజ్యాంగ సవరణబిల్లును తిరస్కరిస్తూ తమ పార్లమెంటు భవనం ఎదుట ప్రదర్శన చేశారు.

స్వతంత్రపార్టీ, అఖిలభారత రామరాజ్య పరిషత్ దాదాపు ఇరవై మంది కిసాన్ సభ్యులు నిలిగింది. అక్కడినుండి కిసాన్లు ఊరేగింపుగా వచ్చి పార్లమెంటు భవనం వద్ద నిలబడ్డారు. ఊరేగింపుకు శ్రీ ఎన్. జి. రంగా నాయకత్వం వహించారు.

శ్రీ ఎం. ఎల్. మసాని, దియూబాయి పటేల్, మహారాష్ట్ర గయ్కవాడ్, ఇతర ఇతర స్వతంత్రపార్టీ నాయకులు ఊరేగింపులో పాల్గొన్నారు.

ప్రదర్శనలో వందలాది తెల్లటి ఆవు పాగాలు ధరించి స్వతంత్రపార్టీ నాయకులు, నినాదాలు వ్రాసినట్టలను చేత్తో పుచ్చుకున్నారు. 17 వ రాజ్యాంగ సవరణబిల్లును తిరస్కరించాలి. బిల్లు కమ్యూనిస్టు జాతీకి దాసిత్తుందిలంటూ నినాదాలు చేశారు.

క్యూబా పెనామా వ్యవహారాలు

ఫుల్‌బ్రైట్ అభిప్రాయాలపై జాన్‌సన్ వ్యాఖ్యానం

జాన్‌సన్‌సిటీ, మార్చి 30. క్యూబా, పెనామా వ్యవహారాలపై సెనెటర్ ఫుల్‌బ్రైట్ వ్యక్తపరచేవున్న అభిప్రాయాలలో తాను ఏకీభవించడంలేదని అమెరికా అధ్యక్షుడు శ్రీజాన్‌సన్ విశదంచేశారు.

నిన్న ఈ విషయమై పత్రికా విలేకరులతో మాట్లాడుతూ సెనెటర్ ఫుల్‌బ్రైట్ అభిప్రాయాలు ఆసక్తిజనకంగాను, ఆలోచనను రేకెత్తించేవిగాను వున్నాయని ఆయనచెప్పారు

సమితి జీపు బోల్తా: డ్రైవరుకు గాయాలు

హనుమాన్ జంక్షన్, మార్చి 30 :—నూజివీడు పంచాయతీ సమితికి చెందిన జీపు మొన్న ఉదయం జి. ఎన్. టి. రోడ్డుపై 3 సార్లు బోల్తాపడినందున, జీపు డ్రైవరుకు ప్రమాదమైన గాయాలు తగిలాయి. జీపులో కూర్చొని వుండిన సమితి ఏఓఎస్‌ఓకు కూడా గాయాలు తగిలాయి.

జీపు కమాన్‌కట్టు విరిగి ఈ ప్రమాదం సంభవించినదని తెలుస్తున్నది. గాయపడిన వారికి స్థానిక వైద్యశాలలో డాక్టర్ కె. వి. రంగారావు పద్మ చికిత్స చేశారు. (స్వ.వి.)

కడపలో బస్సు ప్రమాదం

కడప, మార్చి 30 : మొన్న ఉదయం 7 గంటలప్పుడు ఇక్కడ 7 రోడ్లవద్ద 17 ఏండ్ల యువకుడు బస్సు ప్రమాదానికి గురయినాడు. హోటల్ సర్వర్ అయిన ఈ యువకునిపై బస్సు పోయింది. వెంటనే ఆ యువకుణ్ణి ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకెళ్లారు. ఈ ప్రమాద విషయమై పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు.

మనిఆర్డరు ఫారాలు

నుదరాను, మార్చి 29: 1964 మార్చి 1 వ తేదీకి ముందు జారీచేయబడినమనిఆర్డరు ఫారాలను ప్రజలు ఉపయోగించే టట్లయితే వాటిమీద తపాలాఫీసు ముద్రతప్పనిసరి, అని స్వీకరించబడలాయని తంతి తపాలాశాఖ డైరెక్టర్ జనరల్ (న్యూఢిల్లీ) ప్రకటించారు. అయితే అలాంటి అలాంటి సందర్భాలలో పూర్తి కమిషన్ వసూలు చేయబడుతుంది. తపాలా ఫీసు లేదీ ముద్రలేని అలాంటి మనిఆర్డరు ఫారాలను ఏప్రిల్ 30 వరకు మాత్రమే స్వీకరిస్తారు.

కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజ్ గౌరవార్థం దక్షిణభారత ముస్లిం సభవారు మద్రాసు బుహారీ హోటలులో మార్చి 28 న విందుచేశారు. శ్రీ బుహారీ శ్రీ కామరాజుకు పుష్పమాలవేసి స్వాగతం చెప్పారు.

అన్నివర్గాలకు సైన్యంలో చేరే అవకాశాలు

కొన్ని తరగతులను మాత్రమే తీసుకునే పద్ధతికి క్రమంగా స్వస్తి

న్యూఢిల్లీ, మార్చి 30: భారత సైన్యం లో కొన్ని వర్గాలవారిని మాత్రమే తీసుకునే పద్ధతికి క్రమంగా స్వస్తి చెప్పబడుతుందని, అయితే ఇందువల్ల సైన్యంయొక్క శక్తిసామర్థ్యాలు ఏమాత్రం తగ్గకుండా చూచుకోవలసి వున్నదని రక్షణ మంత్రి శ్రీ వై. బి. చవాన్ నేడు లోక్‌సభలో విశదంచేశారు.

శ్రీమతి ఆయోమమూవా.

[వైజీరియా మహిళాసంస్థ అధ్యక్షురాలు. భారత సాంస్కృతిక సంబంధాలశాఖ ఆధ్వర్యాన భారతదేశం వచ్చారు. ఏప్రిల్ 16 వరకు దేశంలో పర్యటిస్తారు.]

సైన్యంలో ఈ పని ఇప్పుడు జరుగుతూనే వున్నదని, అయితే అంతేవారీ కార్యక్రమాన ఈ పద్ధతి అమలుజరుపబడుతున్నదని ఆయన విశదంచేశారు.

సైన్యంలోకి మనుష్యులను తీసుకొనడంలో రాష్ట్రాలు, ప్రాంతాలు, వాటికోర్కెలు దృష్టిలోకి తీసుకొనబడుతున్నాయా, లేక తగినవారిని మాత్రమే తీసుకొనడం జరుగుతున్నదా అని శ్రీ హెచ్. సి. మాథుర్ (పశ్చిం) వారు.

అర్హత, శక్తి సామర్థ్యాలూ—వీటినిబట్టే సైన్యంలోకి మనుష్యులను తీసుకొనడం జరుగుతున్నదని, అదే ప్రధానమైనదని శ్రీ చవాన్ సమాధానం చెప్పారు.

అంతకుముందు కొన్ని ప్రశ్నలకు సమాధానం ఇస్తూ రక్షణశాఖ ఉపమంత్రి శ్రీ డి. ఎస్. చవాన్ ఇట్లా చెప్పారు: "పూర్వం కొన్ని కొన్ని ప్రాంతాలనుంచి పరిమితంగా మాత్రమే సైన్యంలోకి మనుష్యులను తీసుకోవడం వుంది. ఇప్పుడు ఆ ప్రాంతాలనుంచి ఎక్కువగా అన్నివర్గాలవారిని సైన్యంలో చేర్చుకోవడం ప్రారంభించి, సైన్యంలో పూర్వంవున్న పద్ధతిని తొలగించడం జరుగుతున్నది."

అంకారా, మార్చి 28 :—బాండుంగ్ పద్ధతి రెండవ ఆఫ్రోఏషియా మహాసభలో టర్కీ పాల్గొంటుంది. ఏప్రిల్ 10 వ జకార్తాలో జరిగే సన్నాహ సమావేశానికి టర్కీ ప్రతినిధులు హాజరౌతారు.

నాణ్యమైన నేతకు కనుంగో విజ్ఞప్తి

బొంబాయిలో సదస్సుకు ప్రారంభోత్సవం

బొంబాయి, మార్చి 26 : ఎగుమతి, దేశంలోని పరిమితవినియోగాలను తీర్చటానికి చేనేతపనివారు ముతకబట్టం నేయడం వదిలి సన్నని బట్టలను నేతకు పూనుకోవాలని కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ నిత్యానంద కనుంగో నేడు సూచించారు.

విదేశాలకు చేనేతపరిశ్రమ నిరాటంకంగా ఉండాలంటే ఈ మార్పు అవసరమని ఆయన అన్నారు. నేతపనివారు తమ నైపుణ్యమంతటినీ వినియోగించి చక్కని నిత వ్యయంతో కూడిన వస్త్రాన్ని తయారుచేయాలని తమ ఉద్దేశమని, ఒక ప్రత్యేక వర్గంవారి కోసం మాత్రమే చేనేత వస్త్రాలు తయారుకావాలని తాము సూచించటం లేదని ఆయన వివరించారు.

అఖిలభారత హేండ్‌లూమ్ బోర్డు తాలూకు నేత పనివారల సర్వీసు కేంద్రం ఓ మూడురోజుల సదస్సును ఏర్పాటు చేసింది. దానికి శ్రీ కనుంగో ప్రారంభోత్సవం జరిపారు. సదస్సులో చేనేత పరిశ్రమలో తీసుకునిరావలసిన సాంకేతికాభివృద్ధిని గూర్చి చర్చిస్తారు. చతుర్థ ప్రణాళిక వ్యవధిలో పరిశ్రమ అభివృద్ధికి ఒక విస్తృత కార్యక్రమాన్ని రచిస్తుంది.

టెక్స్‌టైల్ కమిషనర్, బోర్డు అధ్యక్షుడు అయిన శ్రీ ఆర్. దొరైస్వామి అధ్యక్షత వహించారు.

బైలదిళ్ల కొండల్లో ఇనుప ఖనిజం

ముక్కలుచేసే యంత్రాల ఏర్పాటుపై పరిశీలన

జగదల్‌పూర్, మార్చి 29 : బైలదిళ్ల కొండలలో ఇనుప ఖనిజాన్ని చిన్న చిన్న ముక్కలుగా చేసే యంత్రాలను వెంకోర్వాలంటూ జాతీయ ఖనిజాల అభివృద్ధిసంస్థ చేసిన పథకం ఒకటి కేంద్రప్రభుత్వ పరిశీలనలో ఉన్నది.

ఈ యంత్రాలకోసం రు 12 కోట్లు ఖర్చుచేయవలసి ఉంటుందని ఖనిజాల అభివృద్ధిసంస్థ అధ్యక్షుడు శ్రీ ఎస్. ఎస్. బిల్ గ్రామి గత శుక్రవారం నాడు బైలదిళ్ల విశ్రాంతి మందిరంలో ఏర్పాటైన గోష్ఠిలో చెప్పారు.

జనవరి ప్రాంతంలో అమితమైన ఖనిజ సంపద ఉన్నదని, విమానాలమీదుగా ఆ ప్రాంతంలో దర్యాప్తు జరిపించాలని తాము కేంద్ర ప్రభుత్వానికి సూచించామని ఆయన తెలియచేశారు.

బైలదిళ్ల ఇనుప ఖనిజం ప్రాజెక్టులాలకు భారీ యంత్రాలు 1965 సంవత్సరం వర్షాలో రావచ్చునని కూడా శ్రీ బిల్ గ్రామి చెప్పారు.

భారత్‌కు సోవియట్ యూనియన్ సహాయం

చైనా ప్రతినిధి వింత వ్యాఖ్యానం

అల్జీర్స్, మార్చి 28 : చైనాకు వ్యతిరేకంగా రష్యా, అమెరికాలో ఇరుకు అవుతోందన్న ఆరోపణకు సాక్ష్యంగా సోవియట్ యూనియన్ భారతదేశానికి అందజేసున్న సైనిక, తదితర సహాయం వేదు పేర్కొనబడింది.

నిన్న ఇక్కడ సమాప్తమైన ఆఫ్రోఏషియా రాజ్యాల సమైక్యతా మహాసభలో చైనా ప్రతినిధి శ్రీమతి కువోచిన్ ఈ ఆరోపణ చేశారు.

సరిహద్దు వివాదాలను శాంతియుతంగా పరిష్కరించుకోవాలంటూ సోవియట్ యూనియన్ ప్రతిపాదించిన తీర్మానాన్ని భారత, మంగోలియా దేశాలు మాత్రమే బలపరిచాయనీ, ఇది సామ్రాజ్యవాదం ప్రభావముకు ఉదాహరణ పడుతుందనీ శ్రీమతి కువోచిన్ అన్నారు.

మహాసభలో రష్యన్లు "ఘోర్గా పరాజయం"పొందారని అమె వాదించారు.

రాజధాని వార్తలు

రైతులపై అదనపు భూమిశిస్తు ప్రభావం

ముఖ్యమంత్రికి వినతి పత్రం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాదు, మార్చి 30 : అదనపు భూమిశిస్తు విధానం వల్ల రైతులు పెద్దఎత్తున నష్టపోయినందున, దీనిని శ్రీ టి. పి. ఎల్. నాయక్ మరియు పి. యాదగిరి ఇరువురు శాసనసభ్యులు ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డికి ఒక వినతిపత్రం సమర్పించారు.

రైతులు ఇబ్బందులు తొలగించుటకు ఒక భాగంగా చేపడుతుందనే భావన వారిది. ముఖ్యమంత్రిని కోరారు.

శ్రీ బ్రహ్మానందరెడ్డి వారు సమస్యలను సానుభూతితో పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని ప్రత్యేకంగా వారికి తెలియజేసినట్లు తెలిసింది. ప్రస్తుతం అదనపు భూమి శిస్తు మరి కొంత భారం మోపిందని ప్రత్యేకించి సేల్స్‌టాక్సుపన్ను అవసరం లేదు

"ఈ చట్టంలోని అశాస్త్రీయము, హేతువాద విరుద్ధము, అక్రమము అయినప్పటి విషయం అది బిల్లు రూపంలో వున్నప్పుడు, ఆ తరువాత శాసనసభలో అసలు చట్టాలుగా నిబంధన ప్రతిపాదించబడినప్పుడు తగినంతగా వెల్లడి అయింది. వ్యవసాయోత్పత్తికి ధరలు పెరిగినందువల్ల వ్యవసాయదారుల ఆదాయం పెరిగిందన్న కట్టుకథ, ప్రభుత్వం ఇచ్చిన లెక్కల మూలంగానే తేలిపోయింది.

"అంతేకాక వ్యవసాయదారులలో పనిచేస్తున్నవారంతా మాత్రమే (అనగా పెద్ద భూస్వాములు) అధిక ధరలవల్ల ప్రయోజనం పొందుతున్నారు. చిన్నచిన్న కమతాలుగల సుమారు 80 మందికిపైగా గ్రామీణులు ఈ ధరల పెరుగుదలమూలంగా బాధపడుతున్నారు."

నంజర్లపల్లిలో విషాహారం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాదు, మార్చి 29 : మార్చి 23 వ తేదీన చిత్తూరుజిల్లాలోని నంజర్లపల్లి గ్రామంలో ముగ్గురువ్యక్తులు ఆహారం తీసుకున్నవెంటనే స్పృహ తప్పి పడిపోయారు.

గోవిందు అనేవ్యక్తి ఇంటికి ఇద్దరు ఎక్కువ ఇచ్చారని, వారు ఆహారంలో విషంకలిసి నట్లు భావించబడుతున్నదని పోలీసు హెడ్ క్వార్టర్స్‌కు చేరినవార్త తెల్పింది. గోవిందు, అతనిభార్య, శిశువు ఆ ఆహారం తిన్నవెంటనే స్పృహ కోల్పోయారు. వారిని తర్వాత మదనపల్లి ఆస్పత్రిలో చేర్చారు. పోలీసులు ఈ కేసులో దర్యాప్తు చేస్తున్నారు.

కార్పొరేషను సభ్యుల ప్రయాణ భత్యం

చెల్లింపు క్రమబద్ధం చేసే నియమాలు

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాదు, మార్చి 29 : స్థానిక పరిపాలనాశాఖ మంత్రి శ్రీ లంబాటి వెంకటస్వామి వ్యవహారాలు చూసినితో కార్పొరేషను సభ్యులకు ఇచ్చే ప్రయాణభత్యాలు నెల్లంపుడు క్రమబద్ధం చేసే నియమాలను నేడు ఆంధ్రప్రదేశ్ శాసన సభకు సమర్పించారు. ఈ నియమాలప్రకారం ప్రతి కార్పొరేషను సభ్యుడికి నిర్ణయించిన సమావేశం, స్థానిక సమావేశం సమావేశాలకు ప్రయాణ భత్యంగా రోజు కు 100 అను, సిట్టింగు కు రు 10 ల చొప్పున యిస్తారు.

కార్మికుల ఆస్పత్రికి ప్రారంభోత్సవం

హైదరాబాదు, మార్చి 30 : జంటనగరాలలో కార్మికులప్రభుత్వబీమా (ఇ. ఎస్. ఐ) పథకంక్రింద బీమా చేసుకున్న కార్మికులకు గౌతమనగర్‌నగర్‌లో నిర్మించబడిన 150పడకల ఆస్పత్రి భవనాన్ని ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ప్రారంభించారు.

ఆరోగ్యమంత్రి శ్రీ ఎస్. ఆర్. వైశ్రీరామప్రసాద్ అధ్యక్షతవహించారు. ఆరోగ్యమంత్రి ఇ.ఎస్.ఐ. డిస్పెన్సరీకి శంకుస్థాపన చేశారు.

కార్మికమంత్రి శ్రీ బి. వి. గురుమూర్తి ఆస్పత్రి సిబ్బంది వసతిగృహాలను ఆవిష్కరించారు.

ముఖ్యమంత్రి ఉపన్యసిస్తూ సంఘంలోని బలహీనవర్గాలను, కష్టాలను ఎదుర్కొంటున్నవారిని కాపాడటం ప్రతిఒక్కరి విధి అని అన్నారు. ఈ పథకం మరో పెద్ద పథకానికి నాంది మాత్రమేనని, భవిష్యత్తులో సాంఘిక భద్రత చర్యలు ఇంతకన్నా ఎక్కువ ప్రాముఖ్యతను పొందగలవని ఆశిస్తున్నామని ఆయన డెప్పారు.

కార్మికుల ప్రభుత్వ భీమాసంస్థ డైరక్టరు — జనరల్ శ్రీ వి. ఎస్. రాజన్ స్వాగతోపన్యాసాన్ని చదివారు. వైద్య సర్వీసుల డైరక్టరు డాక్టర్ ఏ. టి. ఎం. జాదర్ ఆంధ్రప్రదేశ్‌లో ఇ. ఎస్. ఐ. పథకం ఎలా పనిచేస్తున్నదీ వివరించారు.

ముఖ్యమంత్రి, పార్టీ నాయకులకు విందు

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 29 : ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు లెజిస్లేచర్‌పార్టీ నాయకుడు శ్రీ ఎన్. సంజీవరెడ్డి, ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డిని సత్కరించటానికి నిన్న ఎగ్జిబిషన్‌సంఘం ఎగ్జిబిషన్ క్లబ్‌లో విందును ఏర్పాటుచేసింది.

సంఘాధ్యక్షుడు శ్రీ ఏ. పి. మల్కారెడ్డి ముఖ్యమంత్రిని, శ్రీ సంజీవరెడ్డిని ఆహ్వానించారు.

శ్రీ సంజీవరెడ్డి కొద్దిసేపు మాట్లాడారు. తమకు జరిపిన ఈ సత్కారానికి కృతజ్ఞత తెల్పారు.

శ్రీ బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ ఎగ్జిబిషన్‌సంఘం ముఖ్యంగా విద్యారంగంలో అత్యంత ఉపయోగకరమైన కృషిని చేస్తున్నదని అన్నారు. కొన్ని రాష్ట్రాలలో ఇటీవల చెలరేగిన మతకల్లోలాలను గూర్చి ప్రస్తావిస్తూ ఆయన ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన నాటి నుండి ఈ రాష్ట్రంలో నిర్దుష్టమైన మత సామరస్యాన్ని నిలబెట్టుకుంటూ వస్తున్నామని అన్నారు.

సంఘం ఉపాధ్యక్షుడు శ్రీ శంకర్‌జీ వందన సమర్పణ కావించారు.

విందులో పాల్గొన్న ప్రముఖుల్లో డాక్టర్ బి. గోపాలరెడ్డి, డాక్టర్ ఎం. చెన్నారెడ్డి, శ్రీ జి. బ్రహ్మయ్య, శ్రీ జస్టిస్ ఎస్. కుమారయ్య, శ్రీ జస్టిస్ గోపాలరావు ఎక్బోటే, డాక్టర్ డి. ఎస్. రెడ్డి ప్రభృతులు ఉన్నారు.

బాలింతరాలి ఆత్మహత్య

హైదరాబాదు, మార్చి 29 : గలివూర్ గ్రామం (నిజామాబాదు జిల్లా) వాస్తవ్యురాలైన ఒక బాలింత, కొత్తగా పుట్టిన తనశిశువు మరణించటంలో పిచ్చిపట్టి దారోయి ఆత్మహత్య కావించుకున్నది. ఆమె ప్రస్తుతానికి బన్సీలాల్ ప్రభుత్వ ఆస్పత్రికి వెళ్ళింది. ఈ సంబంధం ప్రాథమికంగా జరిగింది.

పప్పు సోమసుందరం మృతి

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాదు, మార్చి 30 : ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో పనిచేస్తున్న ప్రముఖ న్యాయవాది శ్రీ పప్పు సోమసుందరం నేటి ఉదయం 8 గంటలకు గుండెజబ్బుతో ఆకస్మికంగా మరణించారు. ఆయన వయస్సు 76 సంవత్సరాలు.

ఆయనకు తెలుగునుండి రాష్ట్రపతి పదవి వరకు ఎదిగిన ఆత్మగౌరవం ఉండేది. ఆయన సాధ్యమైనంత వరకు ఆ పదవిని అలంకరించారు. ప్రముఖ న్యాయవాదిగా పేర్కొన్నారు. ప్రముఖ పదవుల పదవిలో ఎటువంటి మార్పు జరిగినదో విద్యార్థులు భావిస్తున్నారని, ఎటువంటి మార్పు జరిగినా అది నిష్పక్షపాతం శ్రేయస్సునైతే దిద్దు తీస్తుందని వారు తెల్పారు.

(పకటనపై [illegible] మేధావులతో ఉస్మానియా విద్యార్థులు, విద్యార్థులు సమావేశమై [illegible] విద్యార్థులు, అధ్యాపకులు [illegible] పోస్టు గ్రాడ్యుయేట్ విద్యార్థులు [illegible] అధ్యక్షుడు శ్రీ పి. వెంకటరావు [illegible] ఉన్నారు.

డా॥ రెడ్డి ఉద్యోగకాల పరిమితి పొడిగింపు

ఉస్మానియా విశ్వవిద్యాలయ విద్యార్థుల అభ్యర్థన

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాదు, మార్చి 29 : ఉస్మానియా విశ్వవిద్యాలయ వైస్‌ఛాన్సలరు డాక్టర్ డి.ఎస్. రెడ్డి ఉద్యోగకాలపరిమితి పూర్తి కావటంలో ఆయనను వెంటనే ఉద్యోగంనుండి తొలగించేయకుండా మరో సంవత్సరానికు పొడిగించవలసిందిగా అధికారులను కోరుతూ ఉస్మానియా విశ్వవిద్యాలయం విద్యార్థుల సమస్యా, ఆంధ్రప్రదేశ్ పోస్టు — గ్రాడ్యుయేట్లు విద్యా సంఘం, భారత యువజనసమితి ఆధ్వర్యాలు ఆరుగురు దాదాపు విద్యార్థులకు సంతకాలు చేశారు.

[illegible] తమ ఉద్యమాన్ని అత్యంత ప్రశాంతంగా నిర్వహించారని. అయితే సాధ్యమైనంత త్వరలో విశ్వవిద్యాలయం [illegible] మరియు పరిష్కరించవలసిందిగా వారు ఆయన ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ప్రస్తుత పదవీ పదవిలో ఎటువంటి మార్పు జరిగినదో విద్యార్థులు భావిస్తున్నారని, ఎటువంటి మార్పు జరిగినా అది విశ్వవిద్యాలయం శ్రేయస్సునైతే దిద్దు తీస్తుందని వారు తెల్పారు.

(పకటనపై [illegible] మేధావులతో ఉస్మానియా విద్యార్థులు, విద్యార్థులు సమావేశమై [illegible] విద్యార్థులు, అధ్యాపకులు [illegible] పోస్టు గ్రాడ్యుయేట్ విద్యార్థులు [illegible] అధ్యక్షుడు శ్రీ పి. వెంకటరావు [illegible] ఉన్నారు.

చైనా విందుకు కైరోలో భారత రాయబారి హాజరు

పొరపాటున జరిగినట్లు నెహ్రూ వెల్లడి

న్యూఢిల్లీ, మార్చి 30: అరబ్ రిపబ్లిక్ సందర్శన సందర్భంలో చైనాప్రధాని శ్రీ చౌ ఎన్‌లై ఇచ్చిన ఒక విందుకు భారత రాయబారి హాజరు కావడంపై లోక్‌సభలో నేడు సభ్యులు ఆగ్రహంతో ప్రశ్నలువేశారు.

ప్రధాని శ్రీ నెహ్రూ సమాధానమిస్తూ విందుకు వెళ్లవద్దని తంతిద్వారా రాయబారికి తెలుపబడిందని, అయితా ఆయన అందులోని అంశాలను పొగపాటుగా అర్థంచేసుకుని విందుకు హాజరైనారని చెప్పారు. చైనాను సంతృప్తిపరచే విధానంగాని, ద్వంద్వ విధానాన్నిగాని, భారతప్రభుత్వం అనుసరించడంలేదని స్పష్టం చేశారు. పొరపాటున మన రాయబారి హాజరయినంత మాత్రాన చైనాను సంతృప్తిపరచే విధానం అనుసరిస్తున్నట్లు భావించరాదన్నారు.

శ్రీ హేంబారువామాట్లాడుతూ 1962 చైనాదాడిపిదపమనరాయబారివిందులకుపోవడం ఇది ప్రథమం కాదన్నారు. పెకింగ్‌లో మన రాయబార ప్రతినిధికూడా ఒకవిందుకు హాజరైనారని చెప్పారు. ఇట్టివర్యయ ద్వంద్వ విధానాన్ని అనుసరిస్తున్నట్లు సూచించడం లేదా? అని అడిగారు.

అంతకుముందు ఉపదేశాంగ మంత్రి శ్రీ దినేశ్‌సింగ్ జవాబిస్తూ చైనాప్రధాని సందర్శించిన దేశాల ప్రభుత్వాలు ఏర్పాటు చేసే విందులలో పాల్గొనాలన్న ఆదేశాలు ఇవ్వబడినవని అయితే ఇది చైనావారు ఏర్పాటు చేసినదాటికి వర్తించదని చెప్పారు. ఆదేశాలను పొరపాటుగా అర్థం చేసుకోవడంవల్లనే ఇలా జరిగిందని వివరించారు.

"మేధాశక్తి లోపించినందునే ఇలా జరిగిందా?" అని శ్రీ బారువా ప్రశ్నించారు. శ్రీ నెహ్రూ జవాబిస్తూ ఇది కేవలం పొరపాటుగా అర్థం చేసుకున్నందునే జరిగిందన్నారు.

"నంబాయిసీ ఏమయినా కోరారా?" అని శ్రీయుతులు ఎస్. ఎస్. దాసు, ఎల్. ఎం. సింగ్వీ, మహానీర్‌త్యాగి ప్రశ్నించారు.

సభాపతి కల్పించుకుంటూ పొరపాటువల్ల జరిగిందని ప్రధాని చెప్పారుగదా? అని సర్దిచెప్పారు.

రాయబారికి పంపిన ప్రభుత్వాదేశాల ప్రతిని ఇప్పించమని శ్రీ బారువా కోరారు. శ్రీ నెహ్రూ జవాబిస్తూ ఈ ఆదేశాలు రహస్యమైనవనీ, ఎవరికీ అందజేయరాదని పంపబడినవనీ చైనావారు పర్యటించే దేశాలకు మాత్రమే పంపడం జరుగుతోందని చెప్పారు. చదవడానికి ప్రధాని శ్రీ నెహ్రూ సిద్ధంగా వున్నప్పుడు ప్రతిని మా ఎదుట ఎందుకు పుంచరాదని బారువా అడిగారు. ఆ దేశాలు రహస్యమైనవయితే సభ్యులకు ఎదుట పుంచ వీలులేదని శ్రీ త్యాగి శ్రీ కపూర్ సింగ్ అన్నారు. ప్రధాని శ్రీ నెహ్రూ తాము చదవగల్గుమని మళ్లీ అన్నారు. "అయితే" ప్రధాని ఇష్టం, ఒక ప్రతిని సభ ఎదుట పుంచడంలో హానిలేదని భావిస్తే అలాగే చేయవచ్చు" అని సభాపతి సలహా ఇచ్చారు.

డా॥ రెడ్డి ఉద్యోగకాల పరిమితి పొడిగింపు

ఉస్మానియా విశ్వవిద్యాలయ విద్యార్థుల అభ

రాష్ట్ర వార్తలు

రంగస్థల కళల్లో డిప్లొమా కోర్సు

ఆంధ్ర విశ్వవిద్యాలయంలో ప్రారంభిస్తున్నట్లు ప్రకటన

(స్వకీయ విలేకరి)

విశాఖపట్నం, మార్చి 30 : వచ్చే విద్యా సంవత్సరం నుండి ఆంధ్రవిశ్వ విద్యాలయం రంగస్థల కళలలో సమగ్రమైన 'ఒక డిప్లొమా' కోర్సు ప్రారంభించబడుతుందని విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడు డా.ఎ.ఎల్.నారాయణ ప్రకటించారు.

గత శుక్రవారం సాయంత్రం ఆంధ్ర విశ్వవిద్యాలయం ఆవరణలో 'థియేటర్ ఆర్ట్స్' వారి ఆధ్వర్యంలో జరిగిన ప్రపంచ రంగస్థల దినోత్సవాలకు ప్రారంభోత్సవం చేస్తూ డా.ఎ.ఎల్.నారాయణ ఇంకా యిలా అన్నారు.

"కొత్తగా ప్రారంభించనున్న ఈ డిప్లొమా కోర్సు సాయం తరగతులలో బోధించబడేదిగా ఉంటుంది. ఇప్పుడు 'నటన'లో డిప్లొమా కోర్సు మాత్రమే నిర్వహించబడుచున్నది. కొత్తగా ప్రారంభించనున్న కోర్సులో "నాటక రచన"పై ప్రత్యేక శ్రద్ధ చూపబడుతుంది. సమగ్రమైన లలితకళల విభాగాన్ని ప్రారంభించబడుతుందని ఆశిస్తున్నాను. ఈ విభాగం క్రిందకు నాటక సంగీతాదులన్ని వస్తాయి. క్రమమైన పాఠ్యాంశాలు ఉంటాయి. విజయనగరంలోని ప్రభుత్వ సంగీత కళాశాలను విశ్వవిద్యాలయం ఆవరణకు మార్పించే ప్రతిపాదన విషయాన్ని ఆలోచిస్తున్నారు. సాంకేతిక విద్యాశాఖ డైరెక్టరు ఈ ప్రతిపాదనను సముఖంగా ఉన్నారు. సంగీత కళాశాల అధ్యాపకులు కూడా విశ్వవిద్యాలయం ఆవరణలోకి వచ్చేందుకు మక్కువపడుతున్నారు."

'బోర్డు ఆఫ్ స్టడీస్' సమావేశాన్ని అత్యవసరంగా సమావేశపరచి, రంగస్థల కళలలో డిప్లొమా కోర్సును వల్పకాలపు కోర్సును ప్రారంభించేందుకు అవసరమైన నిబంధనలను, పాఠ్యాంశాలను రూపొందించవలసిందిగా — రంగస్థల కళల విభాగాధిపతి ప్రొ.చి.ఎస్.మూర్తి, డా.ఏ.ఎల్.నారాయణ ఆదేశించారు.

అంతకుముందు ప్రొ.బి.ఎస్.మూర్తి విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షునికి తదితరులకు స్వాగతం చెప్పారు.

ఆంగ్ల భాషా విభాగాధిపతి ప్రొ.కె.ఆర్. శ్రీనివాస అయ్యంగార్— నాటక, రంగస్థల ప్రపంచంలో షేక్స్పియర్ స్థానాన్ని గూర్చి ప్రసంగించారు.

వాకాడు హరిజనవిద్యార్థి ఉద్ధారక సంఘం

26 వార్షికోత్సవం

గూడూరు, మార్చి 28 : వాకాడు హరిజన విద్యార్థి ఉద్ధారక సంఘం 26వ వార్షికోత్సవము యిటీవల వెంకటగిరి కుమార రాజా గోపాలకృష్ణయాచేంద్రుల అధ్యక్షతన వైభవముగా జరిగినది. నెల్లూరు జిల్లాపరిషత్ అధ్యక్షుడు శ్రీ ఎస్. చంద్రశేఖరరెడ్డి జ్యోతిని వెలిగించి వార్షికోత్సవాన్ని ప్రారంభించారు.

సంఘాధ్యక్షులు శ్రీ నేదురుమల్లి బాలకృష్ణారెడ్డి "నేను — నా సంస్థలు" అన చరిత్రను చదివి వినిపించారు. శ్రీ బాలకృష్ణారెడ్డిని విద్యార్థి విద్యార్థినులు, హరిజనులు, ఉపాధ్యాయులు పూల మాలలతో ముంచెత్తి ఆయన్ను అభినందించారు. సాంస్కృతిక ప్రదర్శనలు చక్కగా జరిపించారు. శ్రీ గోపాలకృష్ణయాచేంద్రులు అధ్యక్షోపన్యాసమిస్తూ వాకాడు సంస్థలను కొనియాడారు. శ్రీయుతులు ఎన్.చంద్రశేఖరరెడ్డి, వి. సూర్యనారాయణ (జిల్లా పరిషత్ కార్యదర్శి), స్వామిదాసు (జిల్లా విద్యాశాఖాధికారి) గార్లు ప్రసంగించారు. శ్రీ మల్లెమాల సుందరరామిరెడ్డి వాకాడు సంస్థలపై శ్లాఘిస్తూ పద్యాలు చదివారు. కౌన్సిలర్ సుంకరరామ చంద్రరావు బహుమతులు ప్రదానం చేశారు. శ్రీ బాలకృష్ణారెడ్డి తుదివలుకులు పలుకుతూ శ్రీ గోపాలకృష్ణయాచేంద్రులను అభినందించారు. హెడ్మాస్టరు జాన్ వివేకం వందనసమర్పణ చేశారు. (స్వ.వి.)

ఆంధ్ర హోమియోపతి కాలేజి వార్షికోత్సవం

గుడివాడ, మార్చి 28: ఆంధ్రహోమియోపతి మెడికల్ కాలేజి అండ్ హాస్పిటల్ 19 వ వార్షికోత్సవం గతమంగళవారం డా.టి.వి.యన్. చలపతిరావు అధ్యక్షతన వైభవంగా జరిగింది. కాలేజీ ప్రిన్సిపాల్ డా.యంకుటుంభరావు ముఖ్య అతిథులను సభికులకు పరిచయం చేసారు.

హోమియోపతి బోర్డు సభ్యులు శ్రీమాన్ యస్.టి.జి. వరదాచార్యులు శారీరక, మానసిక ప్రవృత్తుల యొక్క అవినాభావ సంబంధములను గురించి ఉపన్యసించారు. స్థానిక సబార్డినేట్ జడ్జి శ్రీ కె.సి.నుణిభూషణరావు శ్రీ కె.రాజబాబయ్య, శ్రీజి. వి. అప్పారావు, జి.వి. నరసింహారావుగార్లు కూడా ఈ సందర్భంలో మాట్లాడుచూ విద్యార్థులు క్రమశిక్షణతో మెలుగుచూ కాలేజీ పేరు ప్రఖ్యాతులను ఇనుమడింపచేయాలన్నారు.

కాలేజీ కార్యదర్శి డా.ఇ. రామగోపాలరావు కాలేజీ చరిత్రను క్లుప్తంగా వివరించి అల్పకాలంలో లభ్యమైన కేంద్రరాష్ట్ర ప్రభుత్వములను స్థానికసంస్థలను, జిల్లాపరిషత్‌లను తమ అభినందనములు తెలియపరిచారు.

ప్రభుత్వంలో మునిసిపల్ చైర్మన్ శ్రీ కె. రాజబాబయ్య పతాకోత్సవం జరిపారు. కాలేజీ విద్యార్థి యూనియన్ కార్యదర్శి శ్రీ మాల పాండయ్య జాతీయపతాకను పరిచారు. విద్యార్థి యూనియన్ అధ్యక్షులు శ్రీ పి.కృష్ణమూర్తి అంజలి వందనములతో సభ ముగిసింది. సాయంత్రము సాంస్కృతికములలో పాల్గొన్న వారికి బహుమతులు ప్రదానం చేసారు. (స్వ.వి.)

కర్నూలు ఆంధ్రగ్రంథాలయ వార్షికోత్సవం

కర్నూలు, మార్చి 30 : కర్నూలు ఆంధ్ర గ్రంథాలయం 39వ వార్షికోత్సవం సందర్భంగా గత గురువారంనాడు గ్రంథాలయ భవనంలో శ్రీ డి.వి.సుబ్బాశాస్త్రులు (ఎం.ఎల్.సి.) అధ్యక్షతన సభ జరిగినది.

ప్రార్థనానంతరం గ్రంథాలయ వారి నిర్వాహకులు శ్రీ ఎం.వెంకటరామయ్య గ్రంథాలయ సరస్వతీదేవి సమక్షం నమస్కరించి గూర్చి ఉపన్యసించారు. ఆ తరువాత 1962—63 సంవత్సర నివేదికను చదివారు. ఈ సందర్భంగా దక్షిణేశ్వర దేవాలయము, బేలూరు మఠము, రామకృష్ణ, శారదాదేవి, వివేకానందస్వాముల వారి సేవలు ప్రదర్శింపబడినవి. వైద్య కళాశాల విద్యార్థి శ్రీ కె.శివ భూషణము, శ్రీ డి. వి. సుబ్బాశాస్త్రిగార్లు గ్రంథాలయ నిర్వహణలో శ్రీ వెంకటరామయ్య శ్రద్ధానక్తులను శ్లాఘిస్తూ ప్రసంగించారు. శ్రీ వెంకటరామయ్య వందన సమర్పణ చేశారు. జాతీయగీతాలాపనతో సభ ముగిసింది.

తూ॥ గో॥ జిల్లా టీచర్సు గిల్డు వార్షిక సమావేశం

అమలాపురం, మార్చి 30 : తూర్పు గోదావరిజిల్లా టీచర్సు గిల్డు వార్షికసమావేశము స్థానిక పరిషత్ హయ్యర్ సెకండరీ స్కూలులో ఏప్రిల్ 4,5 తేదీలలో జరుగుతుంది. ఆహ్వాన సంఘాధ్యక్షుడు శ్రీ జె.వి.బి రామర్సు ముఖ్య అతిథి, తదితరులకు స్వాగతం పలుకారు. ఏలూరు సి.ఆర్.ఆర్. కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ డి.ఎన్. సుబ్రహ్మణ్యం సమావేశానికి అధ్యక్షత వహిస్తారు. (స్వ.వి.)

విశాఖజిల్లాలో మామిడి తోటలకు దెబ్బ

విశాఖపట్నం, మార్చి 30 : మామిడి చెట్లు పుష్పించాక తేనెమంచు పడటంవల్ల మామిడి పూత పూర్తిగా మాడిపోయింది.

విశాఖజిల్లాలో మామిడి తోటలపై రాబడి సాలీనా రు 30 లక్షలకు పైగా వస్తుంది. అయితే ఈ సంవత్సరం సాలీనా వచ్చే రాబడిలో 15 శాతముకూడా రాదు. (స్వ.వి.)

సింహాచల దేవస్థాన సలహా సంఘం

(స్వకీయ విలేఖరి)

విశాఖపట్నం, మార్చి 30 : సింహాచల దేవస్థానం సలహా సంఘాన్ని క్రింది సభ్యులతో శ్రీ పి.వి.జి.రాజు ఏర్పాటుచేశారు.

సలహా సంఘ సభ్యులు : శ్రీయుతులు స్వామిసా జ్ఞానానంద స్వామి, రాజకుమార్ పి. వి. గజపతిరాజు, జి.బంగార్రాజు, రాజా సాగి సీతారామరాజు, పి. వి. కృష్ణమూర్తిరాజు, శ్రీ పి.వి.జి.రాజు వంశపారంపర్యంగా వచ్చిన ధర్మకర్త.

కవికోకిల జయంతి

నెల్లూరు, మార్చి 29: నెల్లూరు వర్తమాన సమాజము వారు 'కవికోకిల జయంతి'ని జరిపారు. శ్రీ నార్ల వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భమున డా. జి.వేంకటవలం, డా. జి.రాధాకృష్ణమూర్తి గార్లు మాట్లాడారు. శ్రీ డి. రామమూర్తి 'కవికోకిల' రచనలు గూర్చి వివరము చేశారు.

శ్రీ దుప్పూరు వేణుగోపాలరెడ్డి ఈ సందర్భమున పైవారికి సన్మానము చేశారు. (స్వ. వి.)

పూనా ప్రవాసాంధ్రుల సమావేశము

పూనా, మార్చి 30 : కర్కి (పూనా—3) లోని మందుగుండు ఫ్యాక్టరీ అకౌంట్సు విభాగంలో పనిచేస్తున్న ఆంధ్ర యువకులు శ్రీ మలిపెద్ది రఘురావయ్య వార్కి వీడ్కోలు సందర్భముగా గత శుక్రవారం రేంజిహిల్స్‌లో సమావేశమై అల్పాహార విందు చేశారు. సమావేశానికి శ్రీ కె.ఎన్.మూర్తి (అకౌంటెంట్ సి.డి.ఎ.ఫ్యాక్టరీ) అధ్యక్షత వహించారు. శ్రీ ఎన్. గోవిందరావు మాట్లాడుతూ ఆంధ్రేతర ప్రాంతాలలో తమ మిత్రుల ఎడబాటుకు చింతిల్లుచున్నామన్నారు. సంఘ శ్రేయస్సుకు ఇతోధికంగ పాటుపడవలసినదని రక్షణశాఖాధికారి యువసమాఖ్య తరపున కోరారు. కార్యదర్శి శ్రీ వాడపల్లి వేంకటేశ్వరగిరిరావు వందనసమర్పణతో సభ ముగిసింది. (ఒ—వి.)

శ్రీ మొరార్జీదేశాయ్ మార్చి 29 న మద్రాసులోని సత్యమూర్తిభవన్ (తమిళనాడు కాంగ్రెసు కార్యాలయం) లో కాంగ్రెసు కార్యకర్తల సమావేశంలో ప్రసంగించడానికి వచ్చినప్పుడు తీసిన ఫొటో.

పాక్ పంచమాంగదళం

ఆర్. ఎస్. ఎస్. కేంద్ర కార్యవర్గం తీర్మానం

నాగపూర్, మార్చి 30 : పాకిస్తాన్ పంచమాంగదళంపైన, దేశంలో వారిగూఢచారులు పైనల్పవర్యలను తీసుకోవలసిందిగా కోరుతూ రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘం కేంద్ర కార్యవర్గం తీర్మానం చేసింది.

ఈ కార్యవర్గం రెండు రోజుల సమావేశం నిన్నటితో సమాప్తమైంది. ఈ సందర్భంలో చేసిన తీర్మానాలలో ఈ కార్యవర్గల పాకిస్తానీ ఆక్రమ వలసదార్ల విషయమై దేశీయాంగ మంత్రి శ్రీశ్రీ నందా చెప్పిన చర్యలు అనులు జరగాలని కోరింది.

కెనెడీ హత్య: విచారణ సంఘం అభిప్రాయం

వాషింగ్టన్, మార్చి 29 : అధ్యక్షుడు కెనెడీ హత్యాభియోగాన్ని దర్యాప్తుచేస్తున్న విచారణసంఘం, నేడొక ప్రకటనచేస్తూ, యిది ఆకారణంగా చేయబడిన హత్య కాదనటానికి పొత్యమేమీ అభించలేదని పేర్కొన్నది. దీనికి సంబంధించిన సమాచారం చాలావరకు ఇందులోనే యిమిడివున్నట్లుగూడా ఈసంఘం అభిప్రాయపడుతున్నది. ఈ విచారణసంఘాన్ని అమెరికా అధ్యక్షుడు నియమించివున్నారు.

ప్రభుత్వ పారిశ్రామిక సంస్థల నిర్వహణ

రిటైర్డు సేనాధికారులకు అవకాశం

న్యూఢిల్లీ, మార్చి 30 : ఉద్యోగ విరమణచేసిన, చేయబోతున్న, సైనికాధికారులలో సమర్థులైనవారిని ప్రభుత్వరంగసంస్థలలో చేర్చుకోవడం గురించి ఆలోచిస్తామని రక్షణ ఉత్పత్తిశాఖామంత్రి శ్రీ కొత్త రఘురామయ్య నేడు చెప్పారు.

"ప్రభుత్వరంగ సంస్థలకు నిర్వహణాధికారులు చాలా మంది అవసరం. సైన్యంలో అనుభవంగల అధికారులు బాగా క్రమశిక్షణకు అలవడి వుంటారు. పొరపడ, నియం, పద్ధతి ప్రకారం సమన్వయము పరిస్కరించడం వారి గొప్పలక్షణాలు" అని వివరించారు.

ఉద్యోగ విరమణ చేసిన చేయనున్న రక్షణ శాఖాధికారులకు నాలుగు వారాలపాటు నిర్వహించనున్న సైలట్ కోర్సును ప్రారంభం చేస్తూ పారిశ్రామిక నిర్వహణకు పీరు బాగా తోడ్పడేట్లు ఈ కోర్సు తగుశిక్షణనిస్తుందని, పైగా శిక్షణపొందిన అధికారులు కొరతను తీర్చడానికికూడా వీలవుతుందని తెలిపారు. కోర్సులో 25 మంది పాల్గొంటున్నారు. జాతీయ ఉత్పాదక మండలి దీనిని ఏర్పాటు చేసింది.

సెంట్రల్ డెల్టాలో మత్స్య పరిశ్రమాభివృద్ధి

ఏప్రిల్ 8 న బృహత్పథకానికి ప్రారంభోత్సవం : అమెరికన్ శాస్త్రజ్ఞుల పరిశోధనాత్మక పర్యటన

(స్వకీయ విలేఖరి)

అమలాపురం, మార్చి 30: సెంట్రల్ డెల్టాలో మత్స్య పరిశ్రమాభివృద్ధి బృహత్ పథకానికి ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ఏప్రిల్ 8 వ తేదీన ప్రారంభోత్సవం చేస్తారు.

స్థానిక కేంద్ర మత్స్య పరిశ్రామిక సహకార సంఘం తయారుచేసిన ఈ బృహత్పథకం అమలుకు రు 56 లక్షలు ఖర్చవుతుంది.

పాలాల్లో పనిచేసే కూలీల సహకారసంఘాల జిల్లా సమావేశంలో ముఖ్యమంత్రి ఉపన్యసిస్తారు. రాష్ట్రమంత్రి శ్రీ బలరామిరెడ్డి, కేంద్ర ఉపమంత్రి శ్రీ బి. ఎస్. మూర్తి గార్లు పై రెండు కార్యక్రమాలలో పాల్గొంటారు.

అమెరికన్ శాస్త్రజ్ఞుల పర్యటన

కాకినాడనుండి 'ఆంధ్రపత్రిక' విలేఖరి ఇలా వ్రాస్తున్నారు:

"అమెరికన్ జంతు, వృక్షశాస్త్ర పరిశోధక శాఖకుచెందిన డా. హోవర్డు సాండర్సు, రాబర్ట్ హెన్డ్లర్, రాబర్ట్ హిగ్గిన్, జాన్‌రిచెజ్ గార్లు ఇటీవల ఇక్కడకువచ్చి మూడురోజులు సముద్రంలో 120 అడుగుల లోతువరకు వెళ్లి జలచరముం గురించి పరిశీలనలు జరిపారు. ప్రపంచంలో వ్యాపారపరంగా పెరిగిన 'క్లూప్లాయిడ్'రకం చేపల గురించి డా. రీజెజ్ గారికి ప్రత్యేకశ్రద్ధ కలదు. రాష్ట్రీ మత్స్యపరిశ్రమ శాఖవారి నాయలో అమెరికన్ శాస్త్రజ్ఞులు సముద్రములోనికి వెళ్లి పర్యవేక్షణ గావించిరి.

హిందూమహాసముద్రములో, అరేబియా సముద్రంలో, బంగాళాఖాతములో మా 15 దేశాలవారు అంతర్జాతీయ పర్యవేక్షణకింద పరిశోధనలుసలిపి, ఆంధ్రప్రదేశ్ కుగల సముద్ర తీర సదుపాయముల నుపయోగించి, ఫిషింగు హార్బరు, ఐస్‌ప్లాంట్, పెర్కు లిర్ ఆయిల్ ఫ్యాక్టరీ మొదలైనవని కాకినాడలో వెంకోర్ రాష్ట్రీయ మత్స్యపరిశ్రమవల్ల లాభం కలిగే విధానము అమలుజరుపు యత్నించుచున్నారు. భారతప్రభుత్వం పారోక పరిశోధనాపకేంద్రమునుకూడా ఇటీవల ఇచటస్థాపించియున్నారు.

శ్రీ ఎస్. నగరాజారావు (ఫిషరీస్ టెక్నాలజీ రిసెర్చి ఆఫీసరు), శ్రీ ఎస్. ఎం.అక్బరు (మెరైన్ ఫిషరీ సర్వే ఆఫీసరు), శ్రీ వరసింహం (స్టాటిస్టికల్ ఆఫీసరు)గార్లు అమెరికన్ బృందాన్ని ఆహ్వానించి సముద్రతీరప్రాంతాలు చూపించారు. కాకినాడలో చేపల పరిశ్రమాభివృద్ధి విషయమై జరిగే కృషికి అమెరికన్ శాస్త్రజ్ఞులు సంతోషించారు. ఈ సందర్భంలో ఆంధ్ర విశ్వవిద్యాలయమాజీ ఉపకులపతి డా. రత్ (జూఆలజీ రీడరు), శ్రీ రాధాకృష్ణ (జూఆలజీ లెక్చరర్) పరిశోధనకు తోడ్పడుచున్నారు. ఫిషరీస్ ఇన్‌స్పెక్టరు శ్రీ ఎస్. జాలుడ్రిస్ అమెరికన్ శాస్త్రజ్ఞులకు ఈ పరిశోధనా పర్యటన లేర్పాటు గావించారు.

నాస్తికులకు పోప్ సలహా

ఈస్టరు సందేశం

వాటికన్‌సిటీ, మార్చి 30 : పోప్ పాల్ తమ ప్రథమ ఈస్టరు సందేశంలో నాస్తికులను, నాస్తికత అనే వీకటిలోపడి కొట్టుకోవద్దని విజ్ఞప్తి చేశారు. వారికి ఈస్టరు శుభాకాంక్షలు అందజేశారు.

ఈ విజ్ఞప్తిలో పోపు ఇంకా ఇట్లా అన్నారు: "మతంలేనివారిని, మతం అంటే నమ్మకంలేనివారిని, ఒకసారి వారు ఎటువంటి మూఢవాదాలలోపడి కొట్టుకుంటున్నది స్పష్టంగా పరిశీలించుకోవలసిందిగా మేము కోరుతున్నాము. ఎటువంటి శంకలతో కొట్టుమిట్టాడుతున్నది చూచుకోవలసిందిగా అర్థిస్తున్నాము. ఈ మూఢవాదాలవల్ల, శంకల వల్ల వారికి శాంతిలేకుండా పోతున్నది. వారిలో నిస్పృహ, శూన్య భావము పెరుగుతున్నది.

కొత్తరకం జెట్ విమానం నమూనా

మాస్కో, మార్చి 30: ఎ ఎల్—62 అనే కొత్తరకం జెట్ ఎయిర్‌లైనర్ నమూనాను సోవియట్ విమానసిద్ధాంతుడు శ్రీ సెర్జి ఇల్యూషిన్ తయారుచేసినట్లు మాస్కో రేడియో ప్రకటించింది.

ఇది నాలుగు ఇంజన్ల జెట్‌విమానం. 282 మంది ప్రయాణికులను ఎక్కించుకోగలదు. సముద్రాలమీదుగా ప్రయాణాలకు వీలుగా ఈ విమానం 'డిజైన్' చేయబడింది.

యెమెన్ స్థావరంపై బ్రిటిష్ విమానాల దాడి

ఏడెన్, మార్చి 29: యెమెన్‌లాలూకు ఒక సైనికస్థావరంపై బ్రిటిష్ హాకీర్ హంటర్ జెట్‌విమానాలు నిన్న ఎదురుదాడులు జరిపాయి. ఈ దాడిలో యెమెన్‌కు కొంతనష్టం వాటిల్లినట్లు ఇక్కడి బ్రిటిష్ హైకమీషన్ ప్రకటించింది.

పెర్త్‌మేళాలో భారత్‌కు ప్రథమ బహుమతి

న్యూఢిల్లీ, మార్చి 30: ఆస్ట్రేలియాలో పెర్త్ అనే చోట జరిగిన "గృహాలు, పరిశ్రమలు" మేళాలో భారత్ విభాగానికి ప్రథమ బహుమతి లభించినట్లు ఇక్కడికి చేసిన వార్తలనుబట్టి తెలుస్తున్నది, ఈ బహుమతిగా భారత్‌కు ఒక కప్పు లభించింది.

తొలగింపు పార్లమెంటు వీధి మధ్యప్రాంతంలోనే

సర్దార్ పటేల్ శిలావిగ్రహం నెర్పడుకు వచ్చినప్పుడు ప్రొఫెసర్ రంగా తీర్మానం ప్రతిని శిలావిగ్రహం దిగువన ఉంచారు.

శ్రీ ఎం. లర్. మసాని, మహారాణి గాయత్రీదేవి, శ్రీ దయాభాయ్ పటేల్, శ్రీ యస్. పాల్‌సింగ్ పూరేగింపు జరుపుతున్న వారి నుద్దేశించి మాట్లాడారు.

బిల్లును వ్యతిరేకించటంలో స్వతంత్ర పార్టీకి అజెండాలో పూర్తి సహకారం ఉంటుందని శ్రీ కపూర్‌సింగ్ హామీయిచ్చారు.

"పటేల్ సంతర్పణాలనురక్షిస్తున్న హక్కులనుభగ్నంచేస్తున్నారు"

17 వ రాజ్యాంగ సవరణపై రాజాజీ విమర్శ: పార్లమెంటులోచట్టంరాకుండాచూడాలనిహెచ్చరిక

న్యూఢిల్లీ, మార్చి 30: "ప్రజుల్యం రైతులు పొలాల్ జోలెకు గుండా వారాన్ని చేయడానికి రాజ్యాంగంలోని 31 వ అధికరణ వర్తిస్తుంది. రైతుల హక్కులు కలవడాన్ని కేవలం పార్టీసిటర్ ఎంతో అప్రమత్తంగా ఉండటం చేతనే ఈ నిబంధన రాజ్యాంగంలో చేర్చబడింది. అనాడు సర్దార్ పటేల్ సంతర్పణాలనురక్షిస్తున్న హక్కులను భగ్నంచేయడానికి ప్రయత్నిస్తున్నారు. బాల్దోల రైతుల కోసమని ఒక మహత్తర సత్యాగ్రహం ద్వారా బరీయస్మైన బ్రిటిష్ ప్రభుత్వం పోరాటం సాగింపి ఆ మహానాయకుడిచేత్యేశ్యలకు భిన్నంగా ఇప్పుడు లోకసభ ప్రవర్తిస్తోంది" అని స్వతంత్ర పార్టీ వ్యవస్థాపకులు శ్రీ రాజగోపాలాచారి 17 వ రాజ్యాంగ సవరణ బిల్లు పై ఇవ్వాళ డిసెస్ సమ్మేళనంలో నిశితవిమర్శ చేశారు.

"15 సంవత్సరాల క్రితం హక్కుల రక్షణకొరకు రూపొందిన రాజ్యాంగాన్ని పార్లమెంటు చించి ముక్కలు చేయకుండా డిసెస్‌లు జాగ్రత్త తీసుకోవాలని హెచ్చరించారు.

17 వ రాజ్యాంగ సవరణ బిల్లు పట్ల నిరసన తెలుపడానికి స్వతంత్రపార్టీ ఆధ్వర్యాన డిసెస్ సమ్మేళన జరిగింది. 5 వేల మంది ప్రతినిధులు పాల్గొన్నారు.

రాజాజీ ప్రసంగిస్తూ, రాజ్యాంగంలో ప్రజల హక్కులను హామీ ఇచ్చే భాగాన్ని నాశనం చేయడానికి అంతేగాకుండా సుప్రీం కోర్టు అధికారాన్ని కుంచితం చేయడానికి 17 వ రాజ్యాంగ సవరణ ఉద్దేశింప బడింది అన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం పార్లమెంటుచే ఈ 17 వ రాజ్యాంగ సవరణబిల్లును ఆమోదింపచేయగలిగితే, తన ఆమోదం నిరాకరించవలసిందిగా రాష్ట్రపతిని కోరుతూ సమ్మేళన్‌లో తీర్మానించారు. ఆ తరువాత 700 వదాలు గల తీర్మానాన్ని లోక్‌సభనుభావపరికి అందజేసే నిమిత్తం సమ్మేళన్ ప్రతినిధులు రాష్ట్రపతి పైదానంనుంచి ఈరేగింపుగా పార్లమెంటు భవనానికి వెళ్ళారు.

కొత్తరాజులకన్నా పాతరాజులే నయం

శ్రీ రాజగోపాలాచారి ఇంకా యిలాఅన్నారు: తన అంతరంగిక, రక్షణ, విదేశీ విధానాలను సూర్యుకోవలసిందిగా కాంగ్రెసుకు చెప్పవలసిన సమయం వచ్చింది. కాంగ్రెసు ప్రభుత్వం ప్రజల గౌరవాన్ని కోల్పోయింది. ప్రజలిప్పుడు తమవోట్లను కాంగ్రెసువారికన్నా మాజీ మహారాజులకే యివ్వటం మంచిదనుకుంటున్నారు. కొత్త మహారాజులకన్నా పాత మహారాజులే నయమని వారికి తెలిసింది.

"భారత్‌లోని గొప్పవర్తకులు' కాంగ్రెసుకు నిధులను సమకూర్చిపెట్టి ఆత్మహత్యను చేసుకోవటానికి సిద్ధంగా ఉన్నారు, అయితే స్వతంత్రపార్టీ కాంగ్రెసును ఓడించగలిగితే వారు స్వతంత్రపార్టీకి సహాయపడగలరనే విశ్వాసం నాకున్నది.

"భారత రైతులు మాత్రం ఆత్మహత్య చేసుకుంటే బాధపడేది వారికుటుంబాలు మాత్రమే. రైతులు ఆత్మహత్య చేసుకుంటే దేశమంతా అవస్థలపాలవుతుంది. మనం భూమిని ప్రభుత్వానికి యిచ్చుకుంటే దేశంలో వంటేమీ ఉండదు. 17 వ సవరణ ఆమోదింపబడినదాకా మనం తొంగిపోరాదు.

"పార్టీ మెంటు ఈ సవరణను విడిచి వుచ్చితనను, కాంగ్రెసును రక్షించుకుంటుందని ఆశిస్తున్నాను."

అనితి నిర్మూలనకు ప్రభుత్వం చేస్తున్న కృషిని ఆయన విమర్శించారు.

ప్రస్తుత 'పర్మిటు— లైసెన్సు — కోటా రాజ్యం' పోలేనప్పు లంచగొండితనం పోదని ఆయన అన్నారు.

ప్రారంభంలో స్వతంత్రపార్టీ అధ్యక్షుడు శ్రీ ఎన్. జి. రంగా మాట్లాడుతూ 17వ రాజ్యాంగసవరణ ఉపసంహరింప బడకపోతే తకుపార్టీ సత్యాగ్రహాన్ని నిర్వహిస్తుందని తెల్పారు. అయితే రాజాజీశిష్యులు ఉన్నందువల్ల తమ ప్రయత్నాలు ఫలిస్తాయనేవిశ్వాసం తమ కున్నదని ఆయన చెప్పారు.

సమ్మేళనం 17 వ రాజ్యాంగ సవరణను రైతులపై 'యుద్ధచర్య'గా భావిస్తున్నట్టు తెల్పుతూ ఒక తీర్మానంచేసింది. రాష్ట్రపతి ఈ బిల్లుకు తమ అమోదాన్ని యివ్వరాదంటూ తీర్మానం కోరింది. బిల్లు చట్టం చేయబడితే పార్టీ సత్యాగ్రహానికి పూనుకుంటుందని తీర్మానంలో నోటీసు యివ్వబడింది.

ఈరేగింపు పార్లమెంటు వీధి మధ్యప్రాంతంలోఉన్న సర్దార్ పటేల్ శిలావిగ్రహం నెర్పడుకు వచ్చినప్పుడు ప్రొఫెసర్ రంగా తీర్మానం ప్రతిని శిలావిగ్రహం దిగువన ఉంచారు.

శ్రీ ఎం. లర్. మసాని, మహారాణి గాయత్రీదేవి, శ్రీ దయాభాయ్ పటేల్, శ్రీ యస్. పాల్‌సింగ్ పూరేగింపు జరుపుతున్న వారి నుద్దేశించి మాట్లాడారు.

బిల్లును వ్యతిరేకించటంలో స్వతంత్రపార్టీకి అజెండాలో పూర్తి సహకారం ఉంటుందని శ్రీ కపూర్‌సింగ్ హామీయిచ్చారు.

నెహ్రూచే సోవియట్ సర్కస్ సందర్శన

న్యూఢిల్లీ, మార్చి 30 : ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ నేడు సోవియట్ సర్కస్‌ను సందర్శించారు. శ్రీమతి ఇందిరా గాంధీకూడా వచ్చారు. యువతీయువకులు వచ్చారు.

సోవియట్ కళాకారుల చాకచక్యాన్ని శ్రీ నెహ్రూ ప్రశంసించారు.

ఆ తర్వాత శ్రీ నెహ్రూ సోవియట్ కళాకారులను కలుసుకొని వారితో కరచాలనం చేశారు. వారినేర్పును అభినందించారు.

సోవియట్ కళాకారులు శ్రీ నెహ్రూకు ఒక బొమ్మను బహుమతిగా ఇచ్చారు.

ఆర్గురు కార్మికుల మృతి : 7 గురికి గాయాలు

బొంబాయి, మార్చి 30 : ఇవ్వాళ్ల మధ్యాహ్నం ఒక చెక్కపెట్టెలు మిల్లులో ఒక వెంకటాలు లర్గురు కార్మికులు మరణించారు. 7 గురు గాయపడ్డారు.

ది బ్యాంక్ ఆఫ్ ఇండియా లిమిటెడ్

రిజిస్టర్డు ఆఫీసు:
70/80,మహాత్మా గాంధీ రోడ్, బొంబాయి-1

1964 ఏప్రిల్ 1 వ తేదీనుండి
తమ
మైలాపూరు బ్రాంచి
(5/93, రాయపేట హైరోడ్, లజ్)
నుండి గాక
1/63-ఎ, లజ్ చర్చి రోడ్,
మైలాపూరు, మద్రాస్-4
నందలి
కొత్త భవనము నుండి
సేఫ్ డిపాజిట్ వాల్ట్‌తో
పని చేయ ప్రారంభించగలమని
ప్రకటింప మిక్కిలి సంతసిస్తున్నాము.

టి. డి. కన్నోర్, జనరల్ మేనేజరు.

కృష్ణా జిల్లా ఫిల్లు పెనుమర్రు గ్రామంలో రూపిపూడి సమితివారు ఏర్పాటుచేసిన ఫాఫ్‌కట్టరుకు, శ్రీ పి. ప్రభాకరరావు ప్రారంభోత్సవం జరిపినప్పటి ఫొటో.

ఆస్పత్రిలో అగ్నిప్రమాదం

9 మంది మరణం

టోక్యో, మార్చి 30: ఇటామి నగరంలో వున్న ఒక ఆస్పత్రిలో అగ్నిప్రమాదం సంభవించి కనీసం 9 మంది రోగులు మరణించటమ్లు, మరో ఇద్దరు గాయపడటమ్లు టోక్యో వార్తాసంస్థ తెల్పుతున్నది.

'మే'నుండి పి. ఐ. ఏ. విమాన సర్వీసులు

కరాచీ, మార్చి 30 :—పి. ఐ. ఏ. ఈ నెలాఖరు మే నెల మొదటివారంలో పాంపెయ్ హన్స్కాలకు సహన సర్వీసులను ప్రారంభిస్తుంది. ఈ మూడు ప్రభుత్వాల హవ్వ సమాచార శాఖలు ఒప్పందానికి వచ్చిన కార్యక్రమాల ననుసరించి ఈ సర్వీసులు ప్రారంభింపబడుతున్నాయి. (నాఫెన్)

ఈ శీతాకోక చిలుక ముద్ర మాత్రమే

ROHIT MILLS LTD., AHMEDABAD, (INDIA)

షర్టింగుల మీద వుండును

రోహిత్
మిల్స్ లిమిటెడ్
వారి షర్టింగులు
రోహిత్ మిల్స్ లిమిటెడ్,
లోఫ్రా. మెహమెదాబాద్. అహమ్మదాబాద్ - 8.

రోహిత్ గ్రూప్ ఎంటర్‌ప్రైజెస్

RPY-J

Printed and Published for Nageswara Rao Estates(Private) Ltd., by S. Radha Krishna, at the Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty Street, Madras-1. Acting Editor: P. SriRamulu. Phone: Madras 22244 & 21747. Hyderabad: 42703.